
కర్నూలు | నంద్యాల
వార్త
27 మార్చి 2026 శుక్రవారం పేజీలు 4

# పంట పొలాల్లో.. చిరుత సంచారం..!





**జూపాడుబంగ్లా, మార్చి 26, ప్రభాతవార్త :** జూపాడుబంగ్లా మండలంలోని పారుమంచాల గ్రామ సమీపంలో వున్న బుచ్చిరెడ్డి కుంట పరిసర ప్రాంతాల్లో ఉన్న పంట పొలాల్లో గురువారం చిరుత పులి పాముద్రలు కనిపించడంతో రైతులు భయాందోళనకు గురవుతున్నారు. పారుమంచాల గ్రామానికి చెందిన రైతులు మాదవరం ప్రసాద్, మేరన్నలు బుచ్చిరెడ్డి కుంట సమీపంలో సాగుచేస్తున్న మొక్కజొన్న పంట వద్దకు వెళ్లిన సమయంలో వారికి పులి పాద ముద్రలు కనిపించడంతో పారెస్టు అధికారులకు సమాచారం అందించారు. అయితే ఫారెస్టు అధికారులు సంఘటనా స్థలం వద్దకు రాకుండానే అవి పులి పాద ముద్రలు కావని, పిల్లి పాదముద్రలు చెప్పారని వారు తెలిపారు. పంట పొలాల వద్ద పరిశీలించి తమ అనుమానాన్ని నివ ృత్తి చేయాల్సిన పారెస్టు అధికారులు రావడం లేదన్నారు. మొక్కజొన్న పంటకు నీళ్లు పారించుకోవాలంటేనే భయం భయంగా వుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పంట పొలాల్లో పులి పాదముద్రలు కనిపించడంతో వ్యసాయ కూలీలు, రైతులు బిక్కుబిక్కుమంటున్నారు.

## గ్యాస్ డిస్ట్రిబ్యూటర్లు..
# అక్రమాలకు పాల్పడితే.. కఠిన చర్యలు తప్పవు

**: కర్నూలు జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**

**వెల్దుర్తి, మార్చి 26, ప్రభాతవార్త**



గ్యాస్ డిస్ట్రిబ్యూటర్లు గ్యాస్ డెలివరీలో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని కర్నూలు జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి హెచ్చరించారు. గురువారం వెల్దుర్తి మండల కేంద్రంలోని సంపూర్ణ ఇండెన్ గ్యాస్ గోడౌన్ ను కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ముందుగా గ్యాస్ గోడౌన్ ను పరిశీలిస్తూ ప్రతి రోజు ఎన్ని గ్యాస్ సిలిండర్ లను సరఫరా చేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. స్టాక్ ను పరిశీలిస్తూ, 6 డొమెస్టిక్ సిలిండర్లు,11 కమర్షియల్ సిలిండర్ లు తక్కువగా ఉండడం పట్ల కలెక్టర్ గ్యాస్ ఏజెన్సీ యాజమాన్యం మీద అసహనం వ్యక్తం చేస్తూ, వెంటనే వారికి నోటీస్ లు ఇవ్వాలని కలెక్టర్ డి ఎస్ ఓ ను ఆదేశించారు. ఈ సందర్భంగా గ్యాస్ డిస్ట్రిబ్యూటర్లు గ్యాస్ డెలివరీ లో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు.అదే విధంగా గోడౌన్ పరిధిలో నిబంధనల ప్రకారం అగ్ని మాపక భద్రతా చర్యలను పాటించకపోవడం ఏంటని ప్రశ్నిస్తూ, తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అగ్నిమాపక శాఖ అధికారిని ఆదేశించారు. గ్యాస్ డెలివరీ బాయ్ లకు జీత భత్యాలు సరిగా ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని, అప్పుడే వారు గ్యాస్ డెలివరీ చేసే ఇంటి వద్ద అధిక వసూలు చేయరని కలెక్టర్ తెలిపారు. వారికి జీత భత్యాలు ఇవ్వకపోవడం వల్ల అధిక డబ్బులు వసూలు చేస్తున్నారని, అందువల్ల పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ లో ప్రజల నుండి నెగెటివ్ ఫీడ్ బ్యాక్ వస్తుందని కలెక్టర్ తెలిపారు. డెలివరీ బాయ్స్ వినియోగదారుల నుండి అదనంగా డబ్బులు వసూలు చేస్తే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.జిల్లాలో గ్యాస్ కొరత లేదని, 18 వేల సిలిండర్లు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు ఆందోళన చెందవద్దని కలెక్టర్ ప్రజలకు సూచించారు. కర్నూలు జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ మాట్లాడుతూ ప్రజలు గ్యాస్ ను పొదుపుగా వాడుకోవాలని, డొమెస్టిక్ సిలిండర్లను వంటకు మాత్రమే ఉపయోగించుకోవాలని, గీజర్లకు, వాహనాలకు, ఇతర అవసరాలకు వాడుకోకూడదని జాయింట్ కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, డిఎస్ఓ రాజా రఘువీర్, అగ్ని మాపక శాఖ అధికారి జయసింహ, లీగల్ మెట్రాలజీ అసిస్టెంట్ కంట్రోలర్ రాముడు తదితరులు పాల్గొన్నారు.

# మరో ముగ్గురు.. జిల్లా బహిష్కరణ..!

- ఇప్పటివరకు మొత్తం 8 మంది పై జిల్లా బహిష్కరణ వేటు
- శాంతిభద్రతలకు భంగం కలిగించిన వారిపై కఠిన చర్యలు














**కర్నూలు, మార్చి 26, ప్రభాతవార్త :** జిల్లాలో శాంతిభద్రతలకు భంగం కలిగించే కార్యకలాపాలకు పాల్పడుతున్న ముగ్గురు వ్యక్తులపై జిల్లా బహిష్కరణ చర్యలు తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ వెల్లడించారు. కర్నూలు తాలుకా పోలీస్ స్టేషన్ పరిధిలోని కర్నూలు మండలం పి.రుద్రవరం గ్రామానికి చెందిన మిట్టగేరి కుర్వ వెంకటేశ్వర్లు, కుర్వ మధు అలియాస్ పుండుకూర మధు, మిట్టగేరి కుర్వ మధసూదన్ అలియాస్ మధు అనే ముగ్గురిపై జిల్లా బహిష్కరణ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ వ్యక్తులు చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ, గతంలో తీవ్రమైన నేరాలు, ముఖ్యంగా హత్య కేసుల్లో పాల్గొన్నట్లు గుర్తించారు. ప్రజల్లో భయాందోళనలు కలిగించే అవకాశం ఉన్నందున చట్టపరమైన నిబంధనల ప్రకారం ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటికే వీరు పలు కేసుల్లో నిందితులుగా ఉండి, అనేకసార్లు రిమాండ్‌కు వెళ్లినా ప్రవర్తనలో మార్పు రాలేదని అధికారులు తెలిపారు. జిల్లా ఎస్పీ ప్రతిపాదనల మేరకు క్రిమినల్ రికార్డులను సమగ్రంగా పరిశీలించి జిల్లా బహిష్కరణ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు చెడు నడత కలిగిన 8 మందిపై జిల్లా బహిష్కరణ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. ఆ 8 మంది వివరాలు ఇలా ఉన్నాయి: వడ్డే రామాంజనేయులు పటాన్ ఇమ్రాన్ ఖాన్ వడ్డే తులసి కుమార్ వడ్డే రేవంత్ కుమార్ వడ్డే శివ కుమార్ మిట్టగేరి కుర్వ వెంకటేశ్వర్లు కుర్వ మధు అలియాస్ పుండుకూర మధు మిట్టగేరి కుర్వ మధసూధన్ అలియాస్ మధు జిల్లాలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై ఇలాంటి కఠిన చర్యలు కొనసాగుతాయని హెచ్చరించారు. అరాచక చర్యలకు పాల్పడే వారిపై జిల్లా బహిష్కరణతో పాటు పీడీ యాక్ట్ నమోదు చేసి జైలుకు తరలిస్తామని స్పష్టం చేశారు. ప్రజలు ప్రశాంతంగా జీవించేందుకు సహకరించాలని సూచించారు.

## ఆదోనిలో కబ్జాలు, రౌడియిజం చేస్తే సహించను

**: ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి వాల్మీకి**



**ఆదోని మార్చి 26 ప్రభాతవార్త :** ప్రజాదర్బార్ కార్యక్రమంలో రైతుల భూములు కబ్జా చేసిన వారిని ఉద్దేశించి ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి వాల్మీకి అన్నారు. ఈరోజు స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఏర్పాటు చేసిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు వారి సమస్యలు విన్నవించుకునేందుకు ఈ కార్యక్రమంలో పాల్గొని సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు, ఎమ్మెల్యే ప్రతి సమస్యను వింటూ సంబంధిత అధికారులను వెంటనే ఆ సమస్యపై వివరణ ఇచ్చే విధంగా మాట్లాడి త్వరితగతిన ప్రతి సమస్య పరిష్కారం అయ్యే విధంగా చర్యలు చేపడుతామని తెలియజేశారు. ముఖ్యంగా ఈరోజు వచ్చిన సమస్యలను ఎక్కువ శాతం భూ సమస్యలు కబ్జాలు ,రౌడీయిజం ,ఇంటి పట్టాల కోరకు లాంటి సమస్యలు రావడంతో ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో భూకబ్జాలు చేసి ప్రజలను పీడించుకుని తిన్న పాపం పండి ఎన్నికల్లో ఓడిపోయి ఇంట్లో కూర్చున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంకా ఇప్పుడు కూడా కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారని ఇలాంటి కార్యక్రమాలు చేయాలని చూస్తే సహించేది లేదని తెలియజేశారు. కార్యక్రమంలో మునిసిపల్ కమీషనర్,ఎంపీడీఓ,ఎంఈఓ 1,అసెంబ్లీ లోని అన్ని ప్రభుత్వ విభాగాల అధికారులు ,బీజేపీ ,టీడీపీ ,జనసేన నాయకులు పాల్గొన్నారు

## ఉమ్రా యాత్ర పేరుతో.. రూ.10 కోట్ల మోసం

**- కర్నూలులో నిందితుడు పట్టివేత**



కర్నూలు అర్బన్ మార్చి 26 ప్రభాతవార్త ఉమ్రా యాత్రకు తీసుకెళ్తానని చెప్పి దాదాపు రూ.10 కోట్ల వరకు డబ్బులు వసూలు చేసి మోసం చేసిన ఘటన కర్నూలులో వెలుగులోకి వచ్చింది. నివాసముంటున్న అబ్దుల్ రహీమాన్ ఈ కేసులో ప్రధాన నిందితుడిగా గుర్తించారు. వివరాల్లోకి వెళ్తే, గత రెండేళ్లుగా కొంతమందిని ట్రావెల్ ద్వారా ఉమ్రా యాత్రకు పంపిస్తూ నమ్మకం సంపాదించిన అబ్దుల్ రహీమన్, మూడో సంవత్సరం అదే నమ్మకంతో పెద్ద సంఖ్యలో ప్రజల నుంచి డబ్బులు సేకరించాడు. కర్నూలు జిల్లాతో పాటు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర వివిధ రాష్ట్రాల నుంచి కూడా బాధితులు అతని పరిచయాలు, ఏజెంట్ల ద్వారా డబ్బులు చెల్లించినట్లు తెలుస్తోంది. మార్చి నెల నుంచి నిందితుడు కనిపించకపోవడంతో బాధితులు అనుమానం వ్యక్తం చేశారు. అక్టోబర్ వరకు ఫోన్లో బాధలతో సంభాషించిన అబ్దుల్ రెహమాన్ ఐదారు నెలల నుంచి కనిపించకపోవడం ఈ నేపథ్యంలో అతన్ని గుర్తించి పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చారు. ప్రస్తుతం పోలీసులు అతనిపై విచారణ చేపట్టారు. అయితే, పట్టుబడిన అనంతరం అబ్దుల్ రహీమన్ డబ్బులు తిరిగి చెల్లిస్తానని, ఇందుకు ఒక సంవత్సరం గడువు ఇవ్వాలని కోరుతున్నట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. ఈ వ్యవహారంలో మరికొందరు ఏజెంట్ల పాత్ర కూడా ఉన్నట్లు సమాచారం. మోసపోయిన మొత్తం దాదాపు రూ.10 కోట్ల వరకు ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు. కేసు నమోదు చేసి పూర్తి స్థాయి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## అభివృద్ధికి నోచుకోని.. రైతు బజార్ నిధులు వృధా..!

**- కనపడని సూపర్‌వైజర్**

**పత్తికొండ,మార్చి 26,ప్రభాతవార్త:**




రైతులు పండించిన పంటలు దళారుల చేతిలో మోసపోకుండా నేరుగా రైతు బజారులో విక్రయించేందుకు రైతుల సంక్షేమము కోసం ప్రభుత్వం పట్టణాలలో, తాలుకా కేంద్రాలలో రైతు బజారు కేంద్రాలను ఏర్పాటు చేసింది. అందులో భాగంగా పత్తికొండ పట్టణంలో రూ. 70 లక్షలు వ్యయంతో రైతు బజారును ఏర్పాటు చేశారు. దాదాపు ఏడు సంవత్సరాలు గడిచిపోయిన రైతులకు ఉపయోగపడాల్సిన రైతు బజారు అభివృద్ధికి నోచుకోక పోవడానికి సంభంధిత అధికారుల నిర్లక్ష్యమేనని స్తానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. రైతులు రోడ్డుపై తోపుడు బండ్లలో వ్యాపారాలు చేస్తున్నారు. ఎవరు కూడా రైతు బజారులో వ్యాపారాలు చేసుకోవడంలేదని లక్షలు వెచ్చించి నిర్మాణం చేసిన రైతు బజారు అలంకార ప్రాయంగా నిలిచిపోయిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. రైతు బజారును పర్యవేక్షించాల్సిన సూపర్‌వైజర్ ఏనాడు కూడా విధులకు వచ్చిందిలేదని దీంతో అది పూర్తిగా నిరూపయోగంగా మారిందని ఇప్పటికైన సంభంధిత జిల్లా ఉన్నతాధికారులు స్పంధించి రైతు బజారు అభివృద్ధి చెందేలా చూడాలని స్తానిక ప్రజలు కోరారు.

## కూటమి అభివృద్ధిపై.. వైసీపీ విమర్శలు నిరాధారం

**జిల్లా టిడిపి అధ్యక్షులు గుడిసె ఆదికృష్ణమ్మ**

**కర్నూలు హాస్పిటల్ మార్చి 26 ప్రభాతవార్త :** రాష్ట్రంలో 2024 ఎన్నికల అనంతరం నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి ఓర్వలేక వైసీపీ నేతలు అసత్య ఆరోపణలు చేస్తున్నారని జిల్లా టిడిపి అధ్యక్షులు గుడిసె ఆదికృష్ణమ్మ ఆరోపించారు. పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి అనుచరులు చంద్రబాబు నాయుడు, నారా లోకేష్, పవన్ కళ్యాణ్ లపై నీతిభాహ్య విమర్శలు చేస్తున్నారని తీవ్రంగా ఖండించారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీల మేరకు "సూపర్ సిక్స్" పథకాలను అమలు చేస్తోందని, డీఎస్సీ ద్వారా 16 వేలకుపైగా ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసినట్లు తెలిపారు. అలాగే ఉగాది సందర్భంగా 10,060 ఉద్యోగాల భర్తీకి జాబ్ మేళా ప్రకటించారని చెప్పారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు సీఎం చంద్రబాబు నాయుడు విదేశీ పెట్టుబడులు ఆకర్షిస్తూ పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తున్నారని, అనకాపల్లిలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయలేదని, జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తానని చెప్పి నిలబెట్టుకోలేదని విమర్శించారు. అమరావతి రాజధాని నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు పూర్తి కోసం ప్రస్తుత ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. మహిళలకు సమాన అవకాశాలు కల్పించడంలో తెలుగుదేశం పార్టీ కీలక పాత్ర పోషించిందని, మహిళల సాధికారతకు చర్యలు తీసుకుంటోందని తెలిపారు



## నాటుసారా స్థావరాలపై.. విస్తృత దాడులు

**- డ్రోన్ కెమెరాలతో వేట - 1000 లీటర్ల ఊట ధ్వంసం**



**ఆదోనిటౌన్, మార్చి 26, ప్రభాతవార్త;** ఇస్వీ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఇస్వీ గ్రామ సమీపంలో ఉన్న కొండల్లో డ్రోన్ సాయంతో అడుగడుగునా సీఐ నల్లప్ప ఆధ్వర్యంలో డ్రోన్ కెమెరా సాయంతో జల్లెడ పట్టారు. నాటుసారా తయారీ స్థారాలపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో వెయ్యి లీటర్ల ఊటను ధ్వంసం చేసి 10 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుని, ఆదోని పట్టణంలోని బోయగేరికి చెందిన ఉదయ్‌పై కేసు నమోదు చేసినట్లు సీఐ నల్లప్ప తెలిపారు. ఆదోని సబ్ డివిజన్‌కు కేటాయించిన డ్రోన్ సాయంతో డ్రోన్ టెక్నాలజీని పూర్తి స్థాయిలో ఉపయోగించుకుని రాబోయే రోజుల్లో అసాంఘిక కార్యకలాపాలను గుర్తించి వాటిని పూర్తిగా అణిచివేస్తామన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ దాడుల్లో ఇస్వీ ఎస్ఐ మహేష్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## యాక్సిడెంటా.. హత్యా..!?

**: అనుమానాస్పద స్థితిలో విద్యార్థి మృతి**

**కర్నూలు అర్బన్ మార్చి 25 ప్రభాతవార్త :**



కర్నూలు నగరంలో హైదరాబాద్ రోడ్ లో అనుమానాస్పద పరిస్థితుల్లో ఓ బీటెక్ విద్యార్థి మృతి చెందిన ఘటన కలకలం రేపుతోంది. పుల్లయ్య ఇంజనీరింగ్ కాలేజీలో బీటెక్ మూడవ సంవత్సరం చదువుతున్న ధర్మపేటకు చెందిన దయగల జాన్ వెస్లీ (సుమారు 20) మంగళవారం రాత్రి అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందాడు. వివరాల ప్రకారం, ఆటో డ్రైవర్ సురేష్, జానకి దంపతుల కుమారుడు అయిన జాన్ వెస్లీ 25వ తేదీ రాత్రి సుమారు 8:30 గంటల సమయంలో హైదరాబాద్ రోడ్డులోని వాణిజ్య నగర్ సమీపంలో ఉన్న కేబిఆర్ రెస్టారెంట్ వద్ద నుండి బయటికి వచ్చినప్పుడు అక్కడే ఉన్న పుల్లయ్య కాలేజీ విద్యార్థి తన జూనియర్ అయిన రాఘవేంద్రతో అంతకుముందే మనస్పర్థలు ఉన్నట్లు తల్లిదండ్రులు అనుమానం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ఇద్దరి మధ్య వాగ్వాదం చోటుచేసుకుని, అది దాడులకు దారితీసినట్లు సమాచారం. దాడి అనంతరం రాఘవేంద్రతో పాటు వచ్చిన కొందరు వ్యక్తులు జాన్ వెస్లీని వెంబడించినట్లు తెలుస్తోంది. భయంతో అక్కడి నుంచి పరారయ్యే క్రమంలో జాన్ వెస్లీ పరుగెత్తగా, కొంత దూరం వెళ్లిన తరువాత బొలెరో వాహనం అతని కాళ్లపై నుంచి వెళ్లినట్లు ఈ ఘటనపై మృతుడి తల్లిదండ్రులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. పుట్టినరోజు పార్టీకి పిలిచారని చెప్పి వెళ్లిన తన కుమారుడిని కొందరు పథకం ప్రకారం దాడి చేసి హత్య చేశారని వారు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనపై కర్నూలు నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి, ఇది ప్రమాదమా లేక హత్యా అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## గంగ ఉపకాల్వకు.. గండి



**రుద్రవరం, మార్చి 26, ప్రభాతవార్తః** మండల పరిధిలోని ఆర్ నాగులవరం గ్రామ సమీపంలో గల 22వ బ్లాక్ ఉప కాల్వకు నీటి సామార్థ్యం పెరిగి రెండురోజుల క్రితం గండిపడినట్లు రైతులు విడమడక వెంకటసుబ్బయ్యతో పాటు పలువురు రైతులు తెలిపారు. గురువారం వారు మాట్లాడుతూ తెలుగుగంగ ప్రధాన కాల్వ నుండి నీటి సామార్థ్యం పెరిగి 22వ ఉప కాల్వకు గండిపడి నీరు పంట పొలాల్లోకి వెళ్లి పంట నష్టం జరిగే ప్రమాదం పొంచివుందని వారు తెలిపారు. గత ఏడాది టి లింగందిన్నె గ్రామానికి చెందిన రైతులు కాల్వ గండిపడి వందల ఎకరాల్లో వరిపంట నష్టపోయినట్లు పేర్కొన్నారు. గండి పడిన ఉప కాల్వకు రెండు బ్రిడ్జిలు నిర్మించారు వాటికింద ఉన్న పైపులు చిన్నవిగా ఉండడంతో నీటి ప్రవహానికి ఆ పైపులు అనువుగా లేకపోవడం వల్ల నీటి ప్రవాహం ఎక్కువై కాల్వ గేట్లు తెగి గండిపడుతుందని రైతులు తెలిపారు. అలేవిధంగా కాల్వలో పూడికతీయకపోవడం కూడ ఓ కారణమన్నారు. కాల్వకు గండిపడిన విషయం సంబంధిత తెలుగుగంగ అధికారులకు తెలిపామని రైతులు తెలిపారు. గండ్లు పడకముందు గంగ అధికారులు స్పందించి సహాయక చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

## పాలనలో.. ఎమ్మెల్యే బుడ్డా భేష్.!

**: ఆర్ ఐ ఎస్ ఇ సర్వే లో జిల్లాలో 3వ స్థానం**

**: మొదటి స్థానం మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి**

**: నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్యకు ర్యాంక్ పై హర్షం**



**ఆత్మకూరు మార్చి 26 ప్రభాతవార్తః** శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి పాలనలో ప్రజల సంక్షేమం అభివృద్ధి తోపాటు నియోజకవర్గంలో జరిగే ప్రతి విషయం తో పాటు జిల్లాలో జరిగిన ఓ ప్రత్యేక సర్వేలో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి మూడవ స్థానం దక్కించుకున్నారు మొదటి స్థానం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవన రోడ్డు శాఖ మంత్రివర్యులు బీసీ జనార్దన్ రెడ్డి తోపాటు నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్యలు ఆర్ ఐ ఎస్ ఇ సర్వేలో జిల్లాలో ప్రత్యేక స్థానం దక్కించుకున్నారు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సంక్షేమ పథకాలు అమలు అభివృద్ధి పనుల అంశంలో ర్యాంకులు ఇవ్వడం ఈ సర్వేలో జరిగిన కీలకమైన పలు అంశాలపై రాష్ట్రవ్యాప్తంగా శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ప్రత్యేక స్థానం దక్కింది ఎస్సీ నియోజకవర్గం లో నందికొట్కూరు అసెంబ్లీలో స్థానిక శాసనసభ్యులు గిత్త జయ సూర్య మరో స్థానం దక్కింది ప్రజల్లో కీలకమైన...

• వివరాలు 2లో

# రిలే నిరాహార దీక్షలు చేపట్టిన 98జీవో భాధితులు




**నందికొట్కూరు,మార్చి 26, ప్రభాతవార్త:** శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణంలో సర్వస్వం కోల్పోయిన శ్రీశైలం నీటి ముంపు భాధితులు తమకు న్యాయం చేయాలని రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. గురువారం పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద చేపట్టిన దీక్షలో భాధితులు మాట్లాడుతు 2019లో పవన్‌కల్యాణ్, 2024 లో నందికొట్కూరు బహిరంగ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తాము అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. యువగళం పాదయాత్రలో లోకేష్‌బాబు కూటిమ ప్రభుత్వంలోని ముగ్గురు నాయకులు హామీ ఇచ్చారని అధికారం చేపట్టి రెండేళ్ళు అవుతున్న పట్టించుకోవడంలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. 98 జీవవో ద్వారా తమకు ఉద్యోగాలు వస్తాయని ఎదురుచూచి చూచి పదుల సంఖ్యలో మృతిచెందిన పాలకులు పట్టించుకోవడంలేదని, ముంపు భాధితులకు పోష్టులు భ:ర్తీ చేయడం వలన ప్రభుత్వానికి ఎటువంటి అధనపు భారం పడదని కేవలం రిటైర్డ్ అయిన వారి స్తానంలో ఖాళీ అయిన స్తానంలో రీప్లేస్‌మెంట్ చేయమని, 205 ఉద్యోగాలు లస్కర్ పోష్టులు ఖాళీగా ఉన్నాయని కలెక్టర్, నీటిపారుదలశాఖ సి.ఈ ప్రభుత్వానికి నివేదిక పంపిన సంభంధిత ఉన్నతాధికారులు పట్టించుకోవడంలేదని వారు తెలిపారు. మూడు సార్లు ప్రజా దర్బారులో లోకేష్‌బాబు ను కలిసి వినతి పత్రం ఇచ్చిన స్పంధించలేదన్నారు. ప్రభుత్వం స్పంధించేంత వరకు ఆంధోళనలు చేపడుతామని నిరుద్యోగులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నీటి ముంపు బాధితులు ఎస్.జయన్న, రాజారామ్, మురలీ, వెంకటరామిరెడ్డి, రాముడు, జమ్మన్న దాదాపు 30 మందిరిలే దీక్షలో పాల్గొన్నారు.

## నేడు పట్టణంలో శ్రీ కోదండ రామాలయ పునఃప్రతిష్ట వేడుకలు

**: వేద పండితుల మధ్యలో నేడు ఘనంగా శ్రీరామనవమి పండగ వేడుకలు..**







**ఆత్మకూరు, మార్చి 26, ప్రభాతవార్త :** నేడు పట్టణంలోని రాజాసింగ్ వీధిలో శ్రీ కోదండ రామస్వామి ఆలయంలో పున: ప్రతిష్ట వేడుకలు నిర్వ హించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు శ్రీరామ నవమి పండుగను పురస్కరించుకునేందుకు ధ్వజ స్తంభం ఏర్పాటుచేసి ఆలయప్రతిష్ట కార్యక్రమాలు నిర్వ హించనున్నారు గురువారం ఆలయ ప్రాంగణంలో ప్రముఖ పీఠాధిపతితో శ్రీరాముడి జన్మస్థలం రాముడు యొక్క ప్రఖ్యాతను ఎంతోచాటి చెప్పారు విద్యుత్ కాంతులతో నూతన ఆలయ నిర్మాణం పూర్తి చేస్తున్న సందర్భంగా ఆలయంలో శ్రీరామనవమి పండుగ వేడు కలను పెద్ద ఎత్తున నిర్వహించనున్నారు. ఈ వేడుకల సందర్భంగావివిధసాంస్కృతిక కార్యక్రమాలలో చిన్నారులు రాముడి భక్తులను ఎంతగానో అలరింప చేశాయి శ్రీరాముడి యొక్క చరిత్ర కలియుగం మానవ యుగాలపై దేవుడు చేసిన మనుషుల స్థితిగతులపై శ్రీరాముడి ప్రతిష్ట ఎన్నో అంశాలు ప్రముఖ పీఠాధిపతి ప్రవచనాలు రాముడు భక్తులకు అందించారు నేడు పట్టణంలో జరిగే కోదండరామస్వామి ఆలయంలో శ్రీరాముడి దర్శన భాగ్యం కోసం రాముడు సీతల కళ్యాణ మహోత్సవాలకు వేలాది సంఖ్యలో భక్తులు తరలి రానున్నారు ఆలయ కమిటీ బృందం వేద పండితులు మధ్యలో నేడు పెద్ద ఎత్తున శ్రీరాముడి జన్మదిన వేడుకలను ఎంతో గొప్పగా నిర్వహించనున్నారు

## టంగుటూరులో పెద్దమ్మ తల్లి 16వ రోజు పండుగ



**బనగానపల్లె, మార్చి 26, ప్రభాతవార్త:** మండలంలోని టంగుటూరు గ్రామంలో వెలసిన పెద్దమ్మ తల్లి 16వ రోజు పండుగను గురువారం ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం ఆనవాయితీగా నిర్వహించే పెద్దమ్మ దేవర ఉత్సవాల్లో భాగంగా ఈ కార్యక్రమం విశేషంగా జరిగింది. ఈ సందర్భంగా గ్రామ పొలిమేరలో అమ్మవారి చల్లదనం కార్యక్రమాన్ని గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. రైతు సంబరాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అఖిల భారత ఒంగోలు జాతి వృషభ రాజముల బల ప్రదర్శనలు, బండలాగుడు పందేలు గ్రామ పెద్దలు, పెద్దమ్మ కమిటీ సభ్యుల సమక్షంలో జరిగాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు సాగిన ఈ పందేలలో మొత్తం 14 జతల వృషభ రాజములు పాల్గొన్నాయి. పోటీల ఫలితాలు ఈ విధంగా ఉన్నాయి: మొదటి బహుమతి రూ 60,000 టంగుటూరు గ్రామానికి చెందిన బీరం బుల్స్ - బాణా కిరణ్ కుమార్ రెడ్డి రెండవ బహుమతి రూ 40,000 పొట్లపాడు గ్రామానికి చెందిన మెడగం హర్షవర్ధన్ రెడ్డి మూడవ బహుమతి రూ రూ 30,000 వెంకటగిరి గ్రామానికి చెందిన మెడగం హర్షవర్ధన్ రెడ్డి నాలుగవ బహుమతి రు20,000 సుబ్బరాయుడు కొత్తూరు గ్రామానికి చెందిన బీరం శేషిరెడ్డి ఐదవ బహుమతి రూ15,000 పాపినేనిపల్లి గ్రామానికి చెందిన వినీత్ గౌడ్ ఆరవ బహుమతి రూ10,000 పెద్దకొట్టాల గ్రామానికి చెందిన బోరెడ్డి జనార్దన్ రెడ్డి ఏడవ బహుమతి రూ8,000 ఎర్రబాలెం గ్రామానికి చెందిన విజీఆర్ బుల్స్ - హేమంత్ నాయుడు ఎనిమిదవ బహుమతి 5,000 బేతంచెర్ల, చెల్లా మెట్ల ప్రాంతాలకు చెందిన పెద్ద అరసామి ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాల నుంచి వేలాది మంది ప్రజలు తరలివచ్చారు. వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం, చల్లని మజ్జిగ పంపిణీ చేశారు. గ్రామ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. మొత్తం మీద టంగుటూరులో జరిగిన పెద్దమ్మ తల్లి పండుగ ఉత్సవాలు భక్తి, ఉత్సాహాల నడుమ విజయవంతంగా ముగిశాయి.

## బాధితులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన టీడీపీ ఇన్‌చార్జి



**దేవనకొండ, మార్చి 26, ప్రభాతవార్త;** దేవనకొండ మండలంలోని 21 మంది లబ్ధిదారులకు రూ.10,20,744 ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్‌ఎఫ్) కింద చెక్కులను ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంతం జ్యోతి అందజేశారని దేవనకొండ టీడీపీ మండల కన్వీనర్ విజయ్ భాస్కర్‌గౌడ్ తెలిపారు. గురువారం ఆలూరు పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో టీడీపీ ఇన్‌చార్జి చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దేవనకొండ టీడీపీ మండల కన్వీనర్ విజయ్ భాస్కర్‌గౌడ్ మాట్లాడుతూ బోయ భాస్కర్ (కుంకనూరు) రూ.78,528, వడల బ్రహ్మయ్య(కుంకనూరు) రూ.32,295, ఈ.వెంకటలక్ష్మి (కుంకనూరు) రూ.26,300, బి.వెంకటేశ్వరమ్మ (కుంకనూరు), రూ.44,509, తగరం గోపాల్ (నేలతలమరి) రూ.1,86,311, మాదిగ సునీత (పల్లెదొడ్డి) రూ.11,601, గొల్ల తిరుపతమ్మ (పల్లెదొడ్డి) రూ.20 వేలు, గొల్ల ఉమాదేవి (పల్లెదొడ్డి) రూ.20 వేలు, ఈడిగ లక్ష్మీదేవి (బుర్రకుంట) రూ.68 వేలు, మంగలి గౌతమ్ (కరివేముల) రూ.22 వేలు, మాదిగ జయమ్మ (పొట్లపాడు) రూ.23,920, పింజరి లాలసాహెబ్ (దేవనకొండ) రూ.59 వేలు, బడిగింజల తాయమ్మ (దేవనకొండ) రూ.20 వేలు, యర్రగోటి రంగేశ్వరమ్మ (దేవనకొండ) రూ.20 వేలు, బి.చిన్న నరసయ్య (దేవనకొండ), రూ.32,295, యర్రగోటి రాజేశ్వరి (దేవనకొండ) రూ.55,918, కురువ సురేంద్ర (అలారుదిన్నె) రూ.40,795, ఈడిగ నాగరాజు (వెలమకూరు) రూ.79,434, కురువ ధనలక్ష్మి (నల్లచెలిమల) రూ.1,04,182, కోడెల సువర్ణ (ఐరన్‌బండ) రూ.51,869 మంజూరు చేశారన్నారు. హృద్రోగ సమస్యలతో బాధపడే వారికి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న లబ్ధిదారులు సీఎం చంద్రబాబునాయుడు, ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంతం జ్యోతికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ రాజశేఖర్‌గౌడ్, గిడ్డయ్యగౌడ్, కప్పట్రాళ్ల మల్లికార్జున, ఆకుల వీరేష్, నాగరాజుగౌడ్, రాజగోపాల్‌గౌడ్, కరివేముల వీరేష్, వన్నూర్, డి.ఉచ్చీరప్ప, రాముడు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీలో అందని పాలు.. హాజరుకాని పిల్లలు



**మద్దికెర, మార్చి 26, ప్రభాతవార్త;** మద్దికెర మండలంలోని వివిధ అంగన్‌వాడీ కేంద్రాల్లో నెలలు గడిచినా పాలు అందడం లేదని పిల్లల తల్లిదండ్రులు వాపోతున్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పౌష్టికాహారం అందించాలన్న సదుద్దేశ్యంతో పెట్టినప్పటికీ క్షేత్రస్థాయిలో ఏజెన్సీల నిర్వాకంతో నీరు గారుస్తోంది. అలాగే అంగన్‌వాడీ సెంటర్‌లో ఫ్యాన్‌లు లేక పిల్లలకు చెమట మొటిమలు అవుతున్నాయని పిల్లల తల్లిదండ్రులు వాపోతున్నారు. పాలు అందని విషయంపై 8వ అంగన్‌వాడీ సెంటర్ టీచర్‌ని వివరణ కోరగా, పాలు సెంటర్‌కి రాలేకపోవడంతో అందించలేక పోతున్నామన్నారు. ఫ్యాన్ అవసరం ఉన్నదని ఉన్నతాధికారులకు తెలియజేశామని తెలిపారు.

## 28న మార్కెట్ వేలం పాటలు



**రుద్రవరం, మార్చి 26, ప్రభాతవార్త:** ఈనెల 28న రుద్రవరం గ్రామ మేజర్ పంచాయితీ సంతమార్కెట్, దినమార్కెట్, కభేళా మార్కెట్ వేలం పాటలు నిర్వహించనున్నట్లు ఇంచార్జీ ఈవో వడ్డే రామకృష్ణ తెలిపారు. గురువారం స్థానిక సచివాలయంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ జిల్లా పంచాయితీ అధికారి అదేశాల మేరక సర్పంచ్ బైరి విజయలక్ష్మీ ఆధ్వర్యంలో ఈ వేలం పాటల ప్రక్రియ కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈఏడాది వేలం పాటలను గతంతో పోలిస్తే 10 శాతం అదనంగా పెంచి వేలం పాటలను ప్రారంబించడం జరుగుతుందని ఆయన తెలిపారు. పెంచిన మొత్తాల ప్రకారం వారంపు సంతమార్కెట్‌ను రూ.9,19,600లతో దినమార్కెట్‌ను రూ.4,20,200లతో, కబేళా మార్కెట్‌ను రూ,9,350లతో పాట ప్రారంభం అవుతుందని ఆయన తెలిపారు. ఈవేలం పాటల్లో పాల్గొనేవారు తప్పనిసరిగా రుద్రవరం గ్రామ నివాసి అయి ఉండాలన్నారు. సంతమారె ్కట్‌కు లక్షరూపాయలు దినమార్కెట్‌కు 50 వేల రూపాయలు, కభేలా మార్కెట్‌కు రూ.10 వేలు ధరావత్తు చెల్లించి వేలంపాటల్లో పాల్గొనాలని ఆయన తెలిపారు. అత్యధిక పాట దక్కించుకున్న వారు ఏడురోజుల్లో పూర్తి మొత్తాన్ని గ్రామపంచాయితీలో జమచేయాలని గుడువులోగ చెల్లించని పక్షంలో వేలం రద్దుచేసి తిరిగి నిర్వహించబడుతుందని స్పష్టం చేశారు. గ్రామ పంచాయితీ ఆదాయాన్ని పెంచి వేసవిలో తాగునీరు. విద్యుత్ దీపాలు మరియు ఇతర పారిశుధ్య పనుల నిర్వహణకు గ్రామస్థులు వ్యాపారులు సహకరించాలని ఆయన కోరారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి వారదులు జర్నలిస్టులు




**ఆళ్లగడ్డ, మార్చి 26, ప్రభాతవార్త:** జర్నలిస్టులు ప్రజలకు ప్రభుత్వాలకు వారధులుగా ప్రజా సమస్యలను పత్రికల్లో ప్రచురించి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తారని వారి కృషి ఎంతో అభినందనీయమని ఆళ్లగడ్డ తాలూక ప్రైవేట్ పాఠశాలల సంఘం అధ్యక్షులు అమీర్‌బాషా, శారదా శిల ్పకళా మందిరం అధినేత దురుగడ్డ రవీంద్రచారి తెలిపారు. గురువారం ఏపీడబ్ల్యుజెఎఫ్ రాష్ట్ర సభ్యులు ముల్లా నిజాముద్దీన్, తాలూక అధ్యక్షులు కరణం శ్రీనివాసరావు, ఏపీడబ్ల్యుయుజే జిల్లా కార్యదర్శి సిహెచ్ బ్రహ్మంల ఆధ్వర్యంలో స్థానిక టిఎస్ ఫంక్షన్ హాలులో ఏపీ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ ఏపీ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ యూనియన్‌లు సంయుక్తంగా ప్రింటు మీడియా జర్నలిస్టుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జర్నలిస్టు యూనియన్ నాయకులు మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇంటిస్థలాలు, అర్హులైన వారికి అక్రిడేషన్ కార్డులు, 60 సంవత ్సరాలు దాటిన వారికి పెన్షన్లు, హెల్త్ స్కీం, రైల్వే పాసులతో పాటు మరెన్నో సమస్యలపై పోరాటం చేస్తున్నామని వీటన్నింటిని సాధించాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు తెలిపారు. అనంతరం ముఖ్య అతిథులుగా శారదా శిల్పమందిరం అధినేత దురగడ్డ రవీంద్రచారి దంపతులు, ప్రముఖ మహిళా శిల్పి భువనేశ్వరీ, తాలూక ప్రైవేట్ పాఠశాలల సంఘం అధ్యక్షులు అమీర్ బాషాల చేతుల మీదుగా ప్రింటు మీడియా జర్నలిస్టులను సన్మానించారు. అనంతరం వారి చేతుల మీదుగా జర్నలిస్టులందరికి నిత్యావసర సరుకులు అందజేశారు. ఈకార్యక్రమంలో ఏపీ జర్నలిస్టు స్పోర్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఓబులం ప్రసాద్, సీనియర్ విలేఖరులు కెపివి సుబ్బారావు, యనమల నాగరాజు, టీవిఎస్వీ ప్రసాద్, ఇస్మాయిల్ బేగ్, కిరణ్, జాఫర్, మహామ్మద్ ఉశేన్, అక్రం ఉశేన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉల్లిసాగులో యాజమాన్య పద్దతులు పాటించాలి



**కొత్తపల్లి, మార్చి 26, ప్రభాతవార్త:** ఉల్లిసాగులో సరైన యాజమాన్య పద్దతులు పాటిస్తే అధిక దిగుబడులు పొందవచ్చని కర్నూలు డాట్ సెంటర్ ప్రిన్సిపాల్ సైంటిస్టు డా.పి సుజాతమ్మ ఉల్లి రైతులకు సూచించారు. ఆమె గురువారం మండల పరిధిలోని ఎదురుపాడు గ్రామంలో ఉల్లిసాగులో మెలకువలపై ఉద్యానశాఖ అధికారి కె చందన ఆధ్వర్యంలో రైతు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉల్లిసాగులో మేలు రకాలైన ఆర్కవికాస్, నాసిక్ రెడ్, భీమా శ్వేత భీమా రెడ్, భీమా వికాస్ మొదలగు రకాలు సాగుచేసుకోవాలన్నారు. నారుపోసే ముందు విత్తనశుద్ధి తప్పనిసరి చేసుకోవాలన్నారు. నారు 6 నుంచి 8 వారాల వయసులో నాటుకోవాలన్నారు. ఉల్లి నాటుకునే ముందు దుక్కిలో ట్రైకోడెర్మా విరిడి తప్పనిసరిగా వాడాలన్నారు. మోతాదుకు మించి నత్రజని ఎరువులు వాడరాదన్నారు. కోతకు 15 రోజుల ముందు నీరు పెట్టడం అపేయాలన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ ఉద్యానశాఖ సహాయకులు విజయ్, గ్రామపెద్దలు చంద్రశేఖర్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## పాలనలో.. ఎమ్మెల్యే బుడ్డా భేష్.!

**(మొదటి పేజీ తరువాయి ) :** రాజకీయాలు కొనసాగిస్తూ ప్రతిపక్షాలు చేసే రాజకీయ కుట్రలను తిప్పికొడుతూ కూటమి పాలనలో ప్రజా శ్రేయస్సు కోసం పాటుపడుతున్న శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి సేవలు అభివృద్ధి సంక్షేమం ఎంతోమంది నిరుపేదలకు ఆదర్శంగా నిలిచాయి వీరితోపాటు జిల్లాలోని మంత్రులకు, ఎమ్మెల్యేలకు, ఈ సర్వేలో అభివృద్ధిపై కూటమిపాలన సుపరిపాలనంగా కొనసాగిస్తున్నారంటూ సర్వే వివరాలను వెల్లడించింది శ్రీశైలం నియోజకవర్గం మూడో స్థానం వచ్చిన ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి కి అభిమానులు నాయకులు కార్యకర్తలు శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేస్తున్నారు

## వెల్దుర్తిలో ఘనంగా వన్నూర్ షావలి ఉరుసు



**వెల్దుర్తి, మార్చి 26, ప్రభాతవార్త :** వెల్దుర్తి పట్టణ సమీపంలోని వీరన్న గట్టు కొండపై వెలసిన వన్నూరు షావలి జలాలి వలి స్వాములు ఉరుసు మహోత్సవం ఈనెల 25 నుంచి మూడు రోజులపాటు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం స్వామివారి గంధం ఊరేగింపు చేశారు. గురువారం ఉరుసు సందర్భంగా నిరుపేదలకు అన్నదానం ఏర్పాటు చేశారు. చివరి రోజైన శుక్రవారం కిస్తీ బండి ఊరేగింపు తో ఉరుసు ముగుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు రసూల్ కుటుంబ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు

## కళ్యాణానికి ముస్తాబైన రామాలయాలు



**కొత్తపల్లి, మార్చి 26, ప్రభాతవార్త:** శ్రీరామనవమి సందర్భంగా మండల కేంద్రమైన కొత్తపల్లి, ఎదురుపాడు మరియు అయా గ్రామాల్లో రామాలయాలు శుక్రవారం జరిగే సీతారాముల కళ్యాణమహోత ్సవానికి సర్వాంగ సుందరంగా ముస్తాబయ్యాయి. రంగు రంగుల విద్యుత్‌దీపాలు, పుష్పాలంకరణలతో ఆలయాలు భక్తులకు స్వాగతం పలుకుతున్నాయి. శుక్రవారం అభిజిత్ లగ్న పుష్కారాంశ శుభలగ్న మహుర్తాన సీతారాముల కళ్యాణం కనుల విందుగా నిర్వహించనున్నారు. ఈవేడుకకు భక్తులు పెద్దసంఖ్యలో హాజరయి స్వామివారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ అర్చకులు ఆలయ కమిటీ సభ్యులు కోరారు. కళ్యాణం అనంతరం తీర్థప్రసాద వితరణ ఉంటుందని నిర్వాహకులు పేర్కొన్నారు.

## విద్యార్థుల్లో నైపుణ్యతను వెలికి తీసేందుకు ఐఎన్టిఎస్ఓ పరీక్షలు



**ఆదోని, మార్చి 26, ప్రభాతవార్త :** విద్యార్థుల్లో నైపుణ్యతను వెలుకి తీసేందుకు ఐఎన్టిఎస్ఓ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు శ్రీచైతన్య1 పాఠశాల ప్రిన్సిపాల్ గౌసియా ఖానమ్ తెలిపారు. గత నెలలో ఐఎన్టిఎస్ఓ పరీక్ష నిర్వహించగా శ్రీచైతన్య పాఠశాల విద్యార్థి అన్వర్ అహ్మద్ ప్రతిభను కనబరిచి ల్యాప్టాప్ ను కైవసం చేసుకోగా, మరికొందరు విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడంతో గురువారం పాఠశాలలో అభినందన సభను ఏర్పాటు చేశారు.కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపల్ గౌసియా ఖానమ్ మాట్లాడుతూ ఐఎన్టిఎస్ఓ పరీక్షలో 220 మంది విద్యార్థులకు గాను 182 మంది విద్యార్థులు అర్హత సాధించడం జరిగిందన్నారు. మొదటి బహుమతిగా శ్రీ చైతన్య1 పాఠశాల విద్యార్థి అన్వర్ అహ్మద్ "ల్యాప్టాప్" ను, రెండవ బహుమతి రియాజ్ "ట్యాబ్" ను కైవసం చేసుకోవడం జరిగిందన్నారు. విద్యార్థుల మేధస్సును వెలికి తీసే ప్రయత్నంలో భాగంగానే నిర్వహించిన క్యాట్ పరీక్షకు 30 మంది విద్యార్థులకు గాను 28 మంది విద్యార్థులు అర్హత సాధించి వివిధ బహుమతులను గెలుచుకోవడం జరిగిందన్నారు. బహుమతులు సాధించిన విద్యార్థులను పాఠశాల ఏజీఎం సురేష్,ఆర్ఐ రంగారెడ్డి,అకాడమిక్ కోఆర్డినేటర్ నాగేశ్వరరావు, ప్రైమరీ కోఆర్డినేటర్ శ్యామల, ప్రిన్సిపల్ గౌసియా ఖానమ్, ఏవో అశోక్, అకాడమిక్ డీన్ అశోక్,లలిత,సద్దాం,ఉజ్వల ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

## రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం

**: హైవే మొబైల్స్ పోలీసులకు ప్రత్యేక శిక్షణ..**



**కర్నూలు అర్బన్, మార్చి 26, ప్రభాతవార్త :** ప్రమాదాల సమయాలలో తీసుకోవాల్సిన చర్యలపై మార్గదర్శకాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించిన కర్నూలు ట్రాఫిక్ సిఐ మన్సురుద్దీన్. కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు కర్నూలు డిఎస్పీ జె. బాబు ప్రసాద్ పర్యవేక్షణలో కర్నూలు ట్రాఫిక్ సీఐ మన్సురుద్దీన్ ఆధ్వర్యంలో గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలోని పరేడ్ మైదానంలో రోడ్డు భద్రత పై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాసిడ్ ట్యాంకర్ కు డ్యామేజ్ అయినప్పుడు ఎమి చేయాలి, పెట్రోలియం, ఎక్స్ ప్లోజివ్స్ పేలినప్పుడు , ఎక్కువ మంది చనిపోయినప్పుడు త్వరితగతిన చేపట్టవలసిన విషయాల గురించి ట్రాఫిక్ పోలీసులు రోడ్డు సేఫ్టీ వారితో కలిసి హైవే మొబైల్స్ పోలీసులకు వివరించారు. హైవే మొబైల్స్ సిబ్బందికి రోడ్డు భద్రతకు హైవే మొబైల్స్ వాహనాలలో ఉండాల్సిన పరికరాలు మరియు రోడ్డు ప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన తక్షణ చర్యలపై ప్రాక్టికల్ డెమో నిర్వహించారు. జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారులపై ప్రమాదాలు జరిగినప్పుడు అనుసరించాల్సిన విధానాలు, ముఖ్యంగా ప్రత్యామ్నాయ మార్గాలను తక్షణమే ప్రారంభించడం, గాయపడిన వారిని గోల్డెన్ అవర్స్ లోపల ఆసుపత్రులకు తరలించడం వంటి ముఖ్య అంశాలపై సిబ్బందికి వివరించారు.అలాగే ప్రమాద స్థలంలో భద్రతా చర్యలలో భాగంగా వాహనం వెనుక 150 అడుగుల దూరంలో, ముందుభాగంలో హెచ్చరికల వంటి త్రిభుజం ఆకారం ఉన్న రేడియం బోర్డులు ఏర్పాటు చేయడం, టేపరింగ్ ప్యాటర్న్ మరియు 100 అడుగుల వరకు స్పేసింగ్ పాటించడం వంటి అంశాలు తెలియజేశారు. సిబ్బంది రేడియం జాకెట్లు ధరించడం, బ్యాటన్లు వినియోగించడం, వాహనాల హజర్డ్ లైట్లు ఆన్ చేయడం వంటి భద్రతా చర్యలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమం ద్వారా రోడ్డు ప్రమాదాల జరిగినప్పుడు త్వరితగతిన చర్యలు తీసుకోవడంతో ప్రాణనష్టాన్ని తగ్గించవచ్చని పోలీసు అధికారులు తెలిపారు.



## నేడు పగిడ్యాలలో శ్రీచెన్నకేశవ, శ్రీసీతారాములకళ్యాణమహోత్సవం

**పగిడ్యాల, మార్చి 26, ప్రభాతవార్త :** శ్రీరామనవమి పండుగ సందర్ధంగా పగిడ్యాలలో స్వస్తిశ్రీపరాభవనామ సంవత్సర ఉత్తరాయణం, వసంత రుతువు చైత్రమాస శుద్దనవమీ శుక్రవారం మధ్యాహ్నం 12గంటల నుండి 1గంటవరకు అభిజిత్ లగ్నపుష్కరాంశము నందు శ్రీలక్ష్మి చెన్నకేశవస్వాములవారల, శ్రీసీతారాముల కళ్యాణ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు గురువారం తెలిపారు. స్వామివారల కళ్యోణమహోత్సవం అనంతరం కీ.శే. పుల్యాల రామచంద్రారెడ్డి, కీ.శే.పుల్యాల చరణ్‌రెడి , జ్ఞాపకార్థం దాతలు డాక్టర్ పుల్యాల లికితారెడ్డి, పుల్యాల అక్షయ, పుల్యాల అపూర్వ, పల్లె రామేశ్వరెడ్డి కుమారులు పల్లె మహేధర్‌రెడ్డి, పల్లె వివేకానందరెడ్డి అన్నధానం చేస్తున్నారు. సాయంత్రం సాయి నృత్యకళాశాల వారిచేచిన్నారుల నాట్యప్రదర్శన వుంటుందని తెలిపారు.

**28న స్వాములవారల రథోత్సవం :** 28వతేదీన శనివారం సాయంత్రం స్వామివారల రథోత్సవ కార్యక్రమం అనంతరం రాత్రి 9గంటలకు సాంస్కృతిక కార్యక్రమం వుంటుందని తెలిపారు.

**28న ఆంధ్ర కర్నాటక పొట్టేళ్ల పోటీలు :** శ్రీరామనవమి పండుగ పురష్కరించుకుని శనివారం ఉదయం 9గంటలకు పొట్టేళ్ల పోటీలు నిర్వహిస్తున్నారనీ నిర్వాహకులు తెలిపారు. మొదటి బహుమతి రూ. 12వేలు (దాత బూజుల సుధాకరెడ్డి, బూజుల మనోహరెడ్డి) రెండవ బహుమతి రూ. 8వేలు (దాతలు : కీ.శే. బూజుల మద్దిలేటిరెడ్డి, బూజుల శ్రీనివాసరెడ్డి, వారి జ్ఞాపకార్థం బూజుల మనోహరెడ్డి, మూడవ బహుమతి రూ. 4వేలు (దాతలు : పగిడ్యాల గ్రామరైతు కమిటి) నగదు బహుమతులు గెలుపొందిన పొట్టేళ్లయజమానులకు అందజేయడం జరుగుతుందనీ తెలిపారు.

**29 సాయంత్రం పారువేల మహోత్సవం :** రాత్రి 9గంటలకు రేలా రేలా, జబర్దస్ కార్యక్రమం, 30న వసంతోత్సవంతో జరుగును కావన భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొని స్వామివారలను దర్శించి కృపకు పాత్రులు కాగలరనీ గ్రామరైతు కమిటీ సభ్యులు బొగ్గుల దామోదరెడ్డి, పెద్దిరెడ్డి భాస్కరెడ్డి, బొబ్బిటి నాగేశ్వరెడ్డి, రాయపు వెంకటరామిరెడ్డి తెలిపారు.


# పెద్దమాతంగి సాయిబాబా వర్ధంతి సందర్భంగా రక్తదానశిబిరం



**నంద్యాల, మార్చి 26, ప్రభాతవార్త ప్రతినిధిః** ఒకటవ వార్డు కౌన్సిలర్, సీనియర్ వైఎస్సార్‌సీపీ నాయకుడు పెద్ద మాతంగి మొదటి వర్ధంతి సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి రక్తదానశిబిరాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి మాట్లాడుతూ మాజీ కౌన్సిలర్ పెద్ద మాతంగి వర్ధంతి సందర్భంగా యువకులు రక్తదానం చేయడం అభినందించదగ్గ విషయమని పేర్కొన్నారు. తల సేమియా చిన్నారులకు, గర్భిణి మహిళల కోసం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం సంతోషించదగ్గ విషయమన్నారు. రక్తదానం చేసిన యువకులను అభినందించి వారికి సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఉపాధ్యక్షులు దాల్మిల్ అమీర్, జిల్లా మేధావుల సంఘం అధ్యక్షుడు రసూల్ అజాద్, జిల్లా వైసీపీ సెక్రెటరీ శివనాగిరెడ్డి, మాజీ కౌన్సిలర్ మునయ్య, కన్నమ్మ, పిఎం రవి, వైసీపీ నాయకులు జాకీర్ ఉశేన్, కిరణ్‌కుమార్, పద్మశ్రీ సుబ్బరాయుడు, తిమ్మరాజు, శేఖర్, బాబు, శ్రీను, వార్డు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## అంతుచిక్కని అరుదైన వ్యాధి.. మరోవైపు కంటిముందు కరిగిపోతున్న చిన్నారి ప్రాణం

- కుటుంబాన్ని కాపాడాలంటు కన్నీటితో వేడుకుంటున్న తల్లిదండ్రులు



**నంద్యాల, మార్చి 26, ప్రభాతవార్త ప్రతినిధిః** ఒకవైపు అంతుచిక్కని అరుదైన వ్యాధి, మరో వైపు కంటిముందు కరిగిపోతున్న చిన్నారి ప్రాణం. కుటుంబాన్ని కాపాడాలంటూ తల్లిదండ్రులు వేడుకుంటున్నారు. వివరాల్లోకి వెళ్లితే నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ తాలూక రుద్రవరం మండలం నర్సాపురం గ్రామానికి చెందిన దంపతులు నరసింహులు నాగవేణిల కుమార్తె లక్ష్మీ ధన్సిక (5 ఏళ్లు) గత కొంతకాలంగా కాంజెంటల్ అమోగాక్రయోస్టిక్ త్రోంబోసిటోపెనియా అనే అరుదైన రక్త సంబంధిత వ్యాధితో బాధపడుతోంది. ఈవ్యాధి వల్ల పాప శరీంలో రక్తం గడ్డకట్టడానికి అవసరమైన ప్లేట్‌లెట్స్ ఉత్పత్తి కావడం లేదు. దీని వల్ల పాప ప్రాణాలకు తీవ్ర ముప్పు ఏర్పడింది. చిన్నారి చికిత్స కోసం ఏపీ ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా కొంత ఆర్థికసాయం అందించింది. అయితే ఈవ్యాధికి ఏకైక పరిష్కారమైన బోన్ మారో ట్రాన్స్‌ప్లాంట్ చేయడానికి మొత్తం రూ.30 లక్షలు ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపారు. ఇప్పటికే అప్పులు చేసి చికిత్స చేయిస్తున్న ఆ మధ్య తరగతి కుటుంబం అంత పెద్ద మొత్తాన్ని భరించలేక దిక్కుతోచని స్థితిలో ఉంది. మా పాపనకు కాపాడుకోవడానికి మా దగ్గర ఉన్నదంతా ఖర్చుచేశాం, ప్రభుత్వం ఇచ్చిన సాయం పోను ఇంకా రూ.30 లక్షలు కావాలని డాక్టర్లు చెబుతున్నారు. దయచేసి దాతలు ముందుకు వచ్చి మా బిడ్డను అదుకోండి అని పాప తల్లిదండ్రులు కన్నీటితో వేడుకుంటున్నారు. సాయం చేయాలనుకునేవారి ఫోన్ పే నం.6304841155 (బి నాగవేణి), 8885835020 ( సి నరసింహుడు) నంబర్లకు చేయాలన్నారు.

## ప్రజాసేవలో మీ నిబద్ధత, నాయకత్వం మాకు ఎల్లప్పుడు ప్రేరణగా నిలుస్తోంది



**నంద్యాల, మార్చి 26, ప్రభాతవార్త ప్రతినిధిః** ప్రజాసేవలో మీ నిబద్ధత, నాయకత్వం మాకు ఎల్లప్పుడు ప్రేరణగా నిలుస్తోందని నంద్యాల జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పేర్కొన్నారు. గురువారం రాష్ట్రమంత్రి, రాష్ట్ర తెలుగుదేశం మాజీ అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడుకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ మీ నిబద్ధత, నాయకత్వం మాకు ప్రేరణగా నిలుస్తుందని తెలిపారు. మీరు ఆయురారోగ్యాలతో, విజయాలతో మరింత ఉన్నతస్థాయికి ఎదిగి రాష్ట్రానికి మరిన్ని సేవలు అందించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు ఎన్ఎండి ఫిరోజ్ తెలిపారు.

## శ్రీ రంగనాథస్వామికి పట్టువస్త్రాలు సమర్పణ



**జూపాడుబంగ్లా, మార్చి 26, ప్రభాతవార్త :** రాయలసీమలోనే ప్రసిద్ధి చెందిన శ్రీ తర్తూరు రంగనాథస్వామి బ్రహ్మోత్సవాలకు గురువారం సాయంత్రం అంకురార్పణ జరిగింది. శ్రీ స్వామివారు అంగరంగవైభవంగా పెళ్లి కుమారుడై పల్లకిలో ఆశీనులై గ్రామపుర వీధుల గుండా ఊరేగించారు. పూలసపార ఉత్సవం రోజున భక్తులకు స్వామి వారి సన్నిధిలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తరుపు నుంచి శ్రీ రంగనాథస్వామికి రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో విఆర్ఓ దంపతులు మహేశ్వరయ్య, నాగమణిలు పట్టువస్త్రాలు సమర్పించారు. స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం నుంచి మేళతాళాలతో ఊరివాకిలి మీదుగా ఆలయం వరకు చేరుకున్నారు. దేవస్థానం అధికారి సాయి కుమార్, దేవాలయ చైర్మెన్ మందడి నారాయణరెడ్డిలు విఆర్ఓ దంపతులకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. విఘ్నేశ్వరుని పూజ అనంతరం శ్రీ స్వామివారికి పట్టువస్త్రాలను అందజేశారు. దేవాదాయశాఖ అధికారులు సంప్రదాయబద్ధంగా విఆర్ఓ దంపతులకు పట్టువస్త్రాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగిరెడ్డి, చైర్మెన్ సతీమణి శంకరమ్మ, ఆర్ఐ శ్రీరంగారెడ్డి, విఆర్ఓలు మౌలాభాష, ప్రవీణ్, చంద్రశేఖర్, ఈశ్వరయ్య,కమిటీ సభ్యులు విజయభాస్కర్, నాయకులు రమణారెడ్డి,పోతుల మహేశ్వరరెడ్డి, రామ్మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సిఐటీయు రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**నందికొట్కూరు, మార్చి 26,ప్రభాతవార్త:** నంద్యాలలో ఏప్రిల్ 17నుండి19 వరకు జరిగే సిఐటియు రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు పట్టణ కార్యాదర్శి గోపాలకృష్ణ పిలుపు నిచ్చారు. గురువారం స్తానిక కార్యాలయంలో వెంకటేశ్వర్లు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా గోపాలకృష్ణ మాట్లాడుతు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగుల మరియు కార్మికుల హక్కులను హరించే విధంగా కార్మిక చట్టాలను రద్దు చేసి యాజమాన్యానికిఅనుకూలంగా మార్పులు చేశారని ఆయన ఆరోపించారు. కార్మికుల హక్కులపై మహాసభలలో చర్చించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో మునిస్వామి, రవి, ఖాజ, శివశంకర్, అల్లిబాష తదితరులు పాల్గొన్నారు.




## వైయస్సార్సీపి ఎస్సీ సెల్ మండల ఉపాధ్యాక్షుడుగా చెక్క శ్రీను



**తుగ్గలి,మార్చి 26,ప్రభాతవార్త:** మండల పరిదిలోని చిన్న జొన్నగిరి గ్రామానికి చెందిన చెక్క శీను వైయస్సార్సీపి ఎస్సీ సెల్ మండల ఉపాధ్యాక్షుడుగా ఎంపిక అయినట్లు జిల్లా ఉపాధ్యక్షుడు జిట్టా నాగేష్ యాదవ్ తెలిపారు. ఈ సంధర్భంగా చెక్క శీను మాట్లాడుతు తనపై నమ్మకంతో ఈ భాధ్యతలను అప్పగించిన మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మకు, స్తానిక వైసిపి నాయకులు వైస్ ఎంపిపి ఎర్రనాగప్ప, గుంత రఘు, పక్కీరప్ప. లోక్‌నాథ్‌రెడ్డి, తెరప్ప,ఎస్సీ సెల్ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబరు సుంకప్ప, మండల వైసిపి నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పార్టీ ఆశయాలకు అనుగుణంగా పని చేస్తూ మండల స్తాయిలో వైసిపిని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు.

## రాంపురం కొట్టాలలో ఉమ్రా యాత్రికులకు సన్మానం



**తుగ్గలి,మార్చి 26,ప్రభాతవార్త:** మండల పరిదిలోని రాంపురం కొట్టాల గ్రామంలో గురువారం ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. మౌలానా అబ్దుల్ జలీల్ నేతృత్వంలో పవిత్ర ఉమ్రా యాత్ర కోసం మక్కాకు 25 మంది ముస్లీం సోదరులు మక్కాకు బయలుదేరి వెళ్లారు. దీంతో మత పెద్దలు గ్రామస్తులు మసీదులో ప్రత్యేక ప్రార్థనలునిర్వహించి ఘనంగా పూలమాలలతో సన్మానించి వీడ్కోలు పలికారు. కుటుంబ సభ్యులు, భందువులు, భక్తి పారవశ్యంతో కంటతడి పెట్టుకుంటు మీ యాత్ర సాఫల్యం కావాలి అల్లాహ్ దీవెనలు మీకు తోడుగా ఉండాలి అంలూ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బెంగుళూరు నుండి విచ్చేసిన ప్రముఖ మత గురువు ఫజిల్ రెహ్మాన్ పాల్గొని మాట్లాడుతు ప్రతి ముస్లీం జీవితంలో మక్కా యాత్ర అత్యంత పవిత్రమైన ఘట్టమని, సాధ్యమైన ప్రతి ఒక్కరు జీవితంలో ఒక్కసారి అయిన ఈ యాత్ర చేయాలని ఆయన ఆకాక్షించారు. అనంతరం యాత్రికులు మాట్లాడుతు తమ గ్రామస్తులందరి సంక్షేమం కోసం మక్కాలో ప్రత్యేక దువా(ప్రార్థన)చేస్తామని భావోద్వేగంతో తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ షేక్ లడ్డు కమల్‌బాష, టిడిపి మండల కన్వీనర్ వెంకట్రామచౌదరి, వైసిపి నాయకులు సయ్యద్ హుస్సేన్,బాష, మత పెద్దలు ముల్లా కాశిం సాహెబ్, జిలకర కమాల్‌బాష, హాజరత్ హారన్ రషీద్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు పశుసంపద ఉత్పాదకతను పెంచుకోవాలి




**వెలుగోడు,మార్చి 26,ప్రభాతవార్త:** పశు వైద్యవాఖ అందిస్తున్న సేవలను రైతులు వినియోగించుకొని పశుసంపదను పెంచుకోవాలని ఆత్మకూరు మార్కెట్ యార్డు చైర్మన్ వంగల కృష్ణారెడ్డి తెలిపారు. గురువారం మండల కేంద్రమైన రేగడగూడూరు గ్రామంలో వ్యవసాయ మార్కెయార్డు కమిటీ ఆర్థిక సహాకారంతో ఏర్పాటు చేసిన ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స మరియు పశు ఆరోగ్య శిబిరాన్ని చైర్మన్ ప్రారంభించారు. అనంతరం రైతులకు పశువుల ఆరోగ్య నిర్వహాణపై అవగాహన కల్పించారు. చికిత్స శిబిరంలో మొత్తం 40 నల్లజాతి పశువులకు గర్భ కోశ వ్యాదులకు చికిత్సలు చేశారు. అలాగే 200 గొర్రెలకు మరియు మేకలకు డీవార్మింగ్ చేయడం, 150 గొర్రెలకు, 25 దూడలకు నట్టల నివారణ మందులు వేశారు. ఈ కార్యక్రమంలో మాజీ అంబాల రామసుబ్బారెడ్డి, వెలుగోడు సహాయ సంచాలకులు వెంకటేశ్వర్లు, రేగడగూడూరు పశువైద్యాదికారి మాండ్ల సుమన్,ఏఎంసి సెక్రటరి సుబ్బారెడ్డి, డైరెక్టర్లు అమృజీ, శేషమ్మ, టిడిపి నాయకులు మహేశ్వరుడు, రజినీకాంత్, మోహన్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీలో కార్మికుడు మృతి



**కొలిమిగుండ్ల, మార్చి 26, ప్రభాతవార్త :** కొలిమిగుండ్ల మండల పరిధిలోని పెట్నికోట గ్రామపరిధిలో ఉన్న అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీలో పనిచేస్తున్న బాసుతక్కర్ హరిరావు (72) అనే వ్యక్తి గత కొంతకాలంలో ఒంటరిగా నివసిస్తు జీవనం సాగిస్తున్నారు. ఈయన భార్య 2014లో అనారోగ్యకారణాల వల్ల మరణించిన తర్వాత ఒంటరిగా ఉండడం వల్ల మనస్థాపానికి గురై గురువారం గదిలో సీలింగ్ ఫ్యాన్‌కు చీరెతో ఉరివేసకొని ఆత్మహత్య చేసుకున్నారు. ఉదయం 7 గంటల సమయంలో లక్ష్మీనరసింహా గదిలోకి వెళ్లిచూడగా తన తండ్రి ఉరివేసుకొని మరణించినట్లు కనిపించారు. కుమారుడు లక్ష్మీనరసింహా ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆత్మహత్య కేసు నమోదుచేసినట్లు కొలిమిగుండ్ల పోలీసులు తెలిపారు.

## వేలంపాటలో పెరిగిన పంచాయతీ ఆదాయం



**మద్దికెర, మార్చి 26, ప్రభాతవార్త;** మద్దికెర మేజర్ గ్రామ పంచాయతీ వేలంపాట గురువారంనాడు సర్పంచ్ సుహాసిని, డిప్యూటీ ఎంపీడీఓ విజయలక్ష్మి, పంచాయతీ డెవలప్‌మెంట్ ఆఫీసర్ సుధాకర్ ఆధ్వర్యంలో వేలంపాట నిర్వహించారు. ఈ వేలంపాట పోటాపోటీగా సాగింది. వారపు సంత మార్కెట్ గతేడాది రూ.70 వేలు పలుకగా, ఈ ఏడాది రూ.1,18,000, దినసరి కూరగాయల మార్కెట్ గత ఏడాది రూ.1,40,000 పలుకగా, ఈ ఏడాది రూ.2,46,000, కబేలా మార్కెట్ రూ.10 వేలతో వేలంపాట నిర్వహణ జరిగిందన్నారు. పంచాయతీకి ఆదాయం పెరిగిందని అధికారులు తెలిపారు.

## దివ్యాంగ క్రీడాకారులకు ప్రోత్సాహం అందిస్తాం..!

- డాక్టర్ జి రవికృష్ణ



**నంద్యాల, మార్చి 26, ప్రభాతవార్త ప్రతినిధిః** అంతర్జాతీయ పోటీల్లో పాల్గొనడానికి జాతీయస్థాయి కోచింగ్‌కు ఎంపికైన గౌతమ్‌ను సత్కరిస్తు దివ్యాంగ క్రీడాకారులను ప్రోత్సహిస్తామని నంద్యాల జిల్లా పారా స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు డా.రవికృష్ణ పేర్కొన్నారు. ఈనెల 18 నుంచి 21 వరకు భువనేశ్వర్‌లో వున్న కళింగ స్టేడియంలో జరిగిన 24వ జాతీయ పారా అథ్లెటిక్ చాంఫియన్‌షిప్ పోటీల్లో ఏపీ తరుపున పాల్గొన్న రుద్రవరం గ్రామానికి చెందిన గౌతమ్ షాట్‌ఫుట్ విభాగంలో సిల్వర్ మెడల్ (రజిత) పథకం సాధించిన సందర్భంగా గురువారం స్థానిక జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం కార్యాలయంలో నంద్యాల లయన్స్‌క్లబ్, పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆద్వర్యంలో గౌతమ్‌ను శాలువ, బహుమతులతో ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా లయన్స్‌క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు, డా. రవికృష్ణలు మాట్లాడుతూ నంద్యాల జిల్లాకు చెందిన దివ్యాంగు క్రీడాకారుడు గౌతమ్ నెల్లూరులో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో స్వర్ణపతకం సాధించి జాతీయస్థాయి పోటీలకు రాష్ట్రం తరుపున పాల్గొని రజత పతకం సాధించడం ప్రశంసనీయమన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి రమణ, లయన్స్‌క్లబ్ ప్రాంతీయ చైర్మన్ సుధాకర్‌రెడ్డి, లయన్స్‌క్లబ్ మాజీ అధ్యక్షులు చంద్రమోహన్, కన్నయ్య, మేడం చంద్రశేఖర్, అలా మధులు పాల్గొన్నారు.

## మైపర్‌లో ఘనంగా ఫేర్వేల్ డే




**కర్నూలు విద్య, మార్చి 26, ప్రభాతవార్తః** కర్నూలులో ఏ క్యాంపు నందు గల మైపర్ ఫార్మసీ కళాశాల యందు గురువారం ఫేర్వేల్ డే ఘనంగా నిర్వహించడం జరిగింది. 2022-26 బ్యాచ్ తమ విద్యాసంవత్సరం విజయవంతంగా పూర్తిచేసుకున్నారు. ఈసందర్భంగా ఆ బ్యాచ్‌కి అకాడమిక్ డైరెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఇప్పటికే విద్యార్థులు ప్లేస్మెంట్ ఐ ఉద్యోగాలు సంపాదించుకున్నారు. త్వరలో ఇంకొన్ని ప్లేస్మెంట్‌లు జరిగి అందరు ఉద్యోగాల్లో నియమింపబడాలని ఆశించారు. ఈసందర్భంగా విద్యార్థులకు వివిధ ఆటల పోటీలు, కల్చరల్స్ నిర్వహించడం జరిగింది. ఇందులో గెలుపొందిన వారికి బహుమతులు అందజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కాసర్ల సురేష్, ఐక్యూఎస్సీ కో ఆర్డినేటర్ భాస్కర్ ఇతర అధ్యాపకులు, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

## రైతు కుటుంబాన్ని ఆదుకోవాలి



**కొత్తపల్లి, మార్చి 26, ప్రభాతవార్తః** అప్పుల బాథతో ఈనెల 22న వీరాపురం గ్రామానికి చెందిన రైతు పుల్లన్న ఆత్మహత్య చేసుకొని మరణించిన రైతు కుటుంబాన్ని ప్రభుత్వం రూ.20 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఏ రాజశేఖర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి సుధాకర్ రైతు సంఘం నాయకులు వీరన్న, సీపీఎం కొత్తపల్లి మండల కార్యదర్శి ఎన్ స్వాములు డిమాండ్ చేశారు. అనంతరం వారు మృతిచెందిన పుల్లన్న కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అతివృష్టి అనావృష్టి వల్ల వేసిన పంటలు చేతికి అందక రైతులు తీవ్రంగా నష్టపోయి ఆత్మహత్య చేసుకుంటున్నారన్నారు. గణముల పుల్లన్న తనకున్న ఐదు ఎకరాల పొలంతో పాటు మరో 15 ఏకరాలు కౌలుకు తీసుకొని వ్యవసాయం చేసేవారు అధిక వర్షాల వల్ల పంటలు దెబ్బతిని పంటచేతికొచ్చినా తీసుకోలేక పంట పొలంలోనే మురిగిపోయింది. అలాగే రబీలో వేసిన పంట సరిగా రాక పొలంలో వదిలేయాల్సి వచ్చింది. గత మూడు సంవత్సరాలుగా తీవ్ర నష్టాలతో పాత అప్పులతోడు కొత్త అప్పులు చేయాల్సి వచ్చిందని ఆ అప్పులు ఎలా తీర్చాలో దిక్కుతెలియక పుల్లన్న ఆత్మహత్య చేసుకోవాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతులను ఆత్మహత్యల నుండి కాపాడాలని వారు డిమాండ్ చేశారు.

## పట్టుబడిన వాహనాలకు బహిరంగ వేలం


- ప్రభుత్వ ఖజానాకు రూ.1,36,290 నగదు జమ
- ఏఈఎస్ రామకృష్ణారెడ్డి, ఎక్సైజ్ సీఐ సైదుల్



**ఆదోనిటౌన్, మార్చి 26, ప్రభాతవార్త;** పట్టణంలోని ప్రొహిబిషన్ కార్యాలయ ఆవరణలో గురువారం డిస్టిక్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఏఈఎస్ రామకృష్ణారెడ్డి పర్యవేక్షణలో ఆదోని ఎక్సైజ్ సీఐ సైదుల్ ఆధ్వర్యంలో వివిధ కేసుల్లో పట్టుబడిన 23 వాహనాలకు వేలం పాట నిర్వహించారు. బహిరంగ వేలంలో ఆర్టీఓ నిర్ణయించిన ధర రూ.72 వేలు కాగా, రూ.1,15,000 వాహనాలు అమ్ముడు పోయినట్లు ఏఈఎస్ రామకృష్ణారెడ్డి తెలిపారు. వాటికి జీఎస్టీ రూ.20,790తో కలిపి మొత్తం రూ.1,36,290 ప్రభుత్వ ఖజానాకు జమ చేసినట్లు తెలిపారు. అక్రమంగా వాహనాల్లో మద్యం తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎక్సైజ్ శాఖ అక్రమ మద్యం రవాణాపై ఉక్కుపాదం మోపుతామన్నారు.

## ప్రజల దాహార్తిని తీర్చడమే ప్రధాన ధ్యేయం

- ఎంఐఎం పట్టణాధ్యక్షులు ఎన్.జునైద్ - ఎంఐఎం ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు



**ఆదోనిలీగల్, మార్చి 26, ప్రభాతవార్త;** వేసవి ఎద్దడిని దృష్టిలో ఉంచుకుని ప్రజల దాహార్తిని తీర్చడమే ప్రధాన లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని ఆదోని నియోజకవర్గ ఆల్ ఇండియా మజ్దూర్ పార్టీ పట్టణాధ్యక్షులు ఎన్.జునైద్ పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని చందసా దర్గా పక్కన నూతన చలివేంద్రాన్ని ఎంఐఎం పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదోని పట్టణ పరిసర ప్రాంత ప్రజలు, గ్రామీణ ప్రాంతాల ప్రజలు, వివిధ పనుల నిమిత్తమై ఆదోనికి వస్తున్నట్లు చెప్పారు. భారీ ఎండలు నెలకొన్న నేపథ్యంలో ఆహారం కన్నా శరీరానికి నీరు చాలా ప్రధానమన్నారు. దాతలు ఇంకా కొన్ని చలివేంద్రాలు ఏర్పాటుకు ముందుకు రావాలని జునైద్‌భాయ్ పేర్కొన్నారు. ఎండ వేడిమికి వడదెబ్బలు కూడా వస్తున్నట్లు తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి ఎండవేడిమికి తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎక్కువ నీరు శరీరానికి అవసరమని, ప్రతిరోజూ కొన్ని లీటర్లు నీటిని ప్రతి మనిషి తీసుకోవాలని సూచించారు. తమ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టే ఈ చలివేంద్రాలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం కార్యకర్తలు సద్దాంహుసేన్, నాసీర్‌హుసేన్, సాజిద్‌బాషా, డాక్టర్ మహబూబ్‌బాషా, ఇంటర్నేషనల్ యజమాని ఎస్ఎంబీ అన్నుబాయ్, నభి, అలీబాషా, జామియా మసీద్, కతీఫ్ తదితరులు పాల్గొన్నారు.


VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

I, Dudekula Hussain Basha S/o Dastagiri Dudekula, R/o H.No. 20-106/11/A, Gunthapalem Street, Chagalamarri Mandal, Nandyal District, A.P. -518553, have changed my name to Shaik Hussain Basha, my father's name to Shaik Dastagiri, and my mother's name to Shaik Hussain Bee for all future purposes vide Affidavit dated 25-03-2026 sworn before Notary S. Bala Kondaiah, Duvvur.

(Ro.No.48710)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

04 page 27_04 page 27.qxd 26-03-2026 PM 11:32 Page 1



# ఎస్ ఐ ఆర్ మ్యాపింగ్ పై రివ్యూ మీటింగ్




**కర్నూలు అర్బన్ మార్చి 26 ప్రభాతవార్త:** పాణ్యం అసెంబ్లీ నియోజకవర్గం138 కర్నూలు జిల్లా ఓటర్ నమోదు అధికారి మరియు జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ పాణ్యం అసెంబ్లీ నియోజకవర్గంనకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కలెక్టరేట్ సునయన ఆడిటోరియం యందు పాణ్యం అసెంబ్లీ నియోజకవర్గం138నకు సంబంధించి నియోజకవర్గస్థాయిలో జాయింట్ కలెక్టర్ సహాయ ఓటర్ నమోదు అధికారులు మరియు తహసిల్దారులు, స్పెషల్ అధికారులు, పాణ్యం, గడివేముల ఓర్వకల్లు మరియు కల్లూరు మండలాల తాసిల్దారులు మరియు ఎన్నికల డిప్యూటీ తాసిల్దారు ఎన్నికల సూపర్వైజర్ ఆఫీసర్స్ మరియు బూత్ స్థాయి అధికారులతో కలిపి జాయింట్ కలెక్టర్ దీర్ఘస్థాయిలో సుదీర్ఘ రివ్యూ మీటింగ్ ను స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్ మరియు డెమోగ్రాఫికల్ సిమిలర్ ఎంట్రీస్ సంబంధించి ప్రతి పోలింగ్ కేంద్రమునకు చెందిన బిఎల్ఓ లతో రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఇందులో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ గురించి మ్యాపింగ్ ను త్వరి తగతిన పూర్తిచేయాలని సలహాలు సూచనలు చేశారు. అలాగే మ్యాపింగ్ చేయకపోవడానికి గల కారణాలు అన్ని ఒక్కొక్కరి నుండి రివ్యూ చేసి వివరాలు తెలుసుకొని పూర్తి చేయాలని మ్యాపింగ్ కోసం ఎటువంటి ఇబ్బందులు లేకుండా తప్పులు జరగకుండా పూర్తి చేయాలని సూచనలు జారీ చేసి చేశారు. యిందుకు సంబంధించి బూత్ స్థాయి అధికారుల పైన సూపర్వైజర్లు మరియు స్పెషల్ ఆఫీసర్లను మండల స్థాయి అధికారులను నియమించారు. ఇందులో ఎంపీడీవో కల్లూరు నాగ శేషాచలారెడ్డి, డిప్యూటీ తాసిల్దార్ విష్ణుప్రసాద్, డిప్యూటీ తహసిల్దార్(రీ సర్వే) జయశ్రీ మరియు ఎంపీడీవో ఆఫీస్ ఏవో నాగరాజు లను నియమించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు, పాణ్యం, గడివేముల, ఓర్వకల్లు,కల్లూరు తాసిల్దారులు అయిన ఆంజనేయులు, శంకర్ రెడ్డి, వెంకటరమణ, విద్యాసాగర్ మరియ సూపర్వైజర్లు, బిఎల్వోలు పాల్గొన్నారు.

# ఘన వ్యర్థాలను సమర్థవంతంగా నిర్వహించాలి

**– నగరపాలక కమిషనర్ పి విశ్వనాథ్**

**కర్నూలు మున్సిపల్, మార్చి 26, ప్రభాతవార్త:** నగరంలో ఉత్పత్తి అవుతున్న చెత్తను (ఘనవ్యర్థాలను) శాస్త్రీయ విధానాలతో సమగ్రంగా నిర్వహించేందుకు సేకరణ, వర్గీకరణ, ప్రాసెసింగ్, రీసైకిలింగ్ శానిటరీ ల్యాండ్‌సిలింగ్ వంటి ప్రక్రియలను సమర్థవంతంగా అమలు చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి విశ్వనాథ్ అదేశించారు. గురువారం ఆయన గార్గేయపురం డంప్ యార్డును పరిశీలించారు. ఈ సందర ్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఘన వ్యర్థాల నిర్వహణలో భాగంగా మొదటిగా మూలస్థాయి లోనే (స్టోర్స్ సెగ్రేషన్) తడి, పొడి హానికర వ్యర్థాలను వేర్వేరుగా విభజించడం అత్యవస రమని తెలిపారు. తదుపరి డోర్ టు డోర్ కలెక్షన్ విధానాన్ని మరింత సమర్థవంతంగా అమలుచేసి సేకరించిన చెత్తను మేటీరియల్ రికవరీ పెసిలిటి (ఎంఆర్ఎఫ్) సెంటర్‌కు తరలించి, రీసైక్లబుల్, నాన్ రీక్లబుల్ వ్యర్థాలుగా వర్గీకరించాలన్నారు. తడి వ్యర్థాలను విండో కంపోస్టింగ్ వర్మి కంపోస్టింగ్ వ్యర్థాల విధానాల ద్వారా సేంద్రియ ఎరువులుగా మార్పిడి చేయడం ఇన్‌ఒర్గానిక్ వ్యర్థాలను రీసైక్లింగ్ యూనిట్లకు పంపడం చేపట్టాలన్నారు. డంప్‌యార్డు లో పేరుకుపోయిన పాత చెత్తను బయోమైనింగ్, బయోరిమిడియేషన్ సాంకేతి కతల ద్వారా శాస్త్రీయంగా శుద్ధిచేసి వినియోగ్యమైన భూమిని తిరిగి పొందాలని అదేశించారు. స్వచ్ఛ సర్వేక్షన్ ర్యాంకు మెరుగుదలకు డేటా మేనేజ్‌మెంట్, డోర్ టు డోర్ కవరేజ్, శానిటేషన్ పనుల మానిటరింగ్‌పై ప్రత్యేక కార్యచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని తెలిపారు. ఎంఆర్ఎఫ్ ప్లాంట్‌తో పాటు డంప్‌యార్డులో జరిగే ప్రతిప్రక్రియకు లాగ్‌బుక్స్ నిర వ్హించాలని స్పష్టం చేశారు. వర్మికంపోస్టింగ్ ద్వారా ఉత్పత్తి అయ్యే ఎరువుల నిల్వ పంపిణీ విక్రయాలపై ప్రత్యేక రిజిష్టర్‌లు నిర్వహించాలని అదేశించారు. వీధుల్లో నిర్లక్ష్యం వహించిన శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ యువరాజుకు షోకాజ్ నోటీసు ఇవ్వాలని తెలిపారు. ఈకార్యక్రమంలో కార్యదర్శి నాగరాజు, డిఈఈ పవన్, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ లోకేష్, స్వచభ సర్వేక్షన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# బ్రేక్యల్ ప్లెక్సస్ ఇంజురీపై అవగాహన సదస్సు

**కర్నూలు హాస్పిటల్ మార్చి26 ప్రభాతవార్త :** కర్నూల్ లో జరిగిన ప్రెస్ మీట్లో డాక్టర్ బి.ప్రకాష్ మాట్లాడుతూ చేతికి కదలికలు, స్పర్శ అందించే బ్రేక్యల్ ప్లెక్సస్ నరాలు దెబ్బతింటే చేతి పని తగ్గిపోవడం, స్పర్శ లేకపోవడం వంటి సమస్యలు వస్తాయి. ముఖ్యంగా రోడ్డు ప్రమాదాలు, ద్విచక్ర వాహనాల ప్రయాణాల సమయంలో ఈ ఇంజురీలు ఎక్కువగా జరుగుతున్నాయి. యువతలో ఈ సమస్య అధికంగా కనిపిస్తోంది. చేతి నరాలు దెబ్బతిన్నప్పుడు వెంటనే నిపుణ వైద్యులను సంప్రదించడం చాలా ముఖ్యం. ఆలస్యం చేస్తే చికిత్స ఫలితాలు తగ్గిపోతాయి. సరైన సమయంలో సర్జరీలు, నరాల జోడింపు, టెండన్ ట్రాన్స్‌ఫర్ వంటి చికిత్సల ద్వారా చేతి పనితీరు తిరిగి సాధారణ స్థితికి వచ్చే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో నిర్వహిస్తున్న ఈ అవగాహన సదస్సులో ప్రముఖ వైద్యులు డాక్టర్ పి. ప్రకాష్ (ప్లాస్టిక్ మరియు రికాన్స్ట్రక్టివ్ సర్జన్, బ్రేక్యల్ ప్లెక్సస్ నిపుణుడు), యశోద హాస్పిటల్, హైదరాబాద్ పాల్గొని ప్రజలకు కీలక సూచనలు అందించనున్నారు.




# రేషన్ సరుకుల పంపిణీ ప్రక్రియ లో జాప్యం జరగకూడదు : జిల్లా కలెక్టర్

**వెల్దుర్తి, మార్చి 26, ప్రభాతవార్త :** ప్రజలకు అందించే రేషన్ సరుకులు పంపిణీ ప్రక్రియలో ఎటువంటి జాప్యం జరగకూడదని కర్నూలు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి పేర్కొన్నారు. గురువారం వెల్దుర్తి మండల కేంద్రంలో కలెక్టర్, జాయింట్ కలెక్టర్ తో కలిసి పౌర సరఫరాల ఎంఎల్ఎస్ పాయింట్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ గోదాంలో నిల్వ ఉన్న బియ్యం, జొన్నలు, కంది పప్పు తదితర నిత్యావసర సరుకుల నిల్వ స్థితి, నాణ్యత, పంపిణీ విధానం తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించారు. సరుకుల నిల్వలో ఎటువంటి లోపాలు లేకుండా పరిశుభ్రత పాటించాలన్నారు. అలాగే రేషన్ దుకాణాలకు సరుకులు సమయానికి చేరేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రేషన్ సరుకుల సరఫరాల్లో ఎటువంటి అవకతవకలు జరగకుండా పర్యవేక్షణ కొనసాగించాలని, ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. అదే విధంగా స్టాక్ రిజిస్టర్‌లు, రవాణా రికార్డులు, పంపిణీ వివరాలను పరిశీలించి, రికార్డులను సక్రమంగా నిర్వహించాలన్నారు. 65 సంవత్సరాలు వయస్సు పైన ఉన్నవారికి మరియు దివ్యాంగులకు హోమ్ డెలివరీ 26 నుండి 30వ తేదీ లోపు వంద శాతం పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, డిఎస్ఓ రాజా రఘువీర్, అగ్ని మాపక శాఖ అధికారి జయసింహ తదితరులు పాల్గొన్నారు



# సొంత తండ్రి పై.. హత్యాయత్నం కేసులో కొడుకు అరెస్ట్



**ఆదోని క్రైమ్ మార్చి , 26 ప్రభాతవార్త:** ఆదోని మండలం ,కపటి గ్రామమనికి చెందిన శంకరప్ప గౌడ్ ను సొంత కొడుకు వేణుగోపాల్ 18.02.2026 నా రాత్రి తండ్రి నీ ఆస్తి పంచి ఇవ్వలేదని అతని చంపాలని ఉద్దేశంతో కత్తితో దాడి చేసి గాయపరిచి అడ్డువచ్చిన తల్లి పై కూడా దాడి చేసి, తండ్రి యొక్క మెడలోని గొలుసు అతని యొక్క బుల్లెట్ బైక్, సెల్ ఫోన్ ని తీసుకొని పారిపోయాడు తర్వాత తన తండ్రి సెల్ నుండి ఫోన్ పే ద్వారా రెండు లక్ష రూపాయలు తన అకౌంట్ లోకి ట్రాన్స్ఫర్ చేసుకోవడం జరిగింది అతని ఈ రోజు మధ్యాహ్నం 03.30 గంటలకు చాగి బస్టాండ్ వద్ద ముద్దాయిని అరెస్ట్ చేసి అతని నుంచి చైన్ , 1,92,000 రూపాయల, బుల్లెట్, మోటార్ బైక్ ని స్వాధీనం చేసుకుని రిమాండ్కు తరలించినట్టు ఎస్ఐ మహేష్ తెలిపారు

# ఓటర్ల మ్యాపింగ్‌కు సమిష్టి సహకారం అవసరం

**– కర్నూలు ఆర్వో, కమిషనర్ పి విశ్వనాథ్**

**కర్నూలు మున్సిపల్, మార్చి 26, ప్రభాతవార్త:** ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను సమర్థవంతంగా వేగవంతంగా పూర్తిచేసేందుకు అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు సమిష్టిగా సహకరించాల్సిన అవసరం ఉందని కర్నూలు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కమిషనర్ పి విశ్వనాథ్ కోరారు. గురువారం నగర పాలక కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటర్ల మ్యాపింగ్, కొత్త ఓటర్ల నమోదు తదితర అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈసందర ్భంగా ఆర్వో మాట్లాడుతూ నియోజకవర్గంలో ఓటర్ల మ్యాపింగ్ కార్యక్రమం చురుగ్గా కొనసాగు తుందని ఇందులో ఎదురయ్యే సమస్యలు వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. బిఎల్ఓలు ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాలు నమోదుచేస్తున్న నేపథ్యంలో బూత్ లెవల్ ఏజెంట్లు సమన్వయంతో పనిచేసి ప్రక్రియను వేగవంతంగా చేయాలని సూచించారు. అర్హులైన ప్రతి పౌరుడిని ఓటరుగా నమోదుచేయడం లక్ష్యంగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రజలు విద్యార్థుల్లో ఓటర్ల నమోదు మ్యాపింగ్‌పై అవగాహన పెంపొంది ంచేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ, డిప్యూటి కమిషనర్ సతీష్‌కుమార్‌రెడ్డి, మేనేజర్, తహశీల్దార్ రవికుమార్, డిప్యూటి తహశీల్దార్ ధనుంజయ, సూపరింటెండెంట్ సుబ్బన్న తదితరులు పాల్గొన్నారు.



# త్రైత సిద్ధాంత తెలుగు యుగాది క్యాలెండర్ ఆవిష్కరణ

**: మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి చేతుల మీదుగా విడుదల**



**బనగానపల్లె, మార్చి 26 ప్రభాతవార్త:** త్రిమత ఏకైక గురువు, ఆధ్యాత్మిక సామ్రాజ్య చక్రవర్తి శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారి దివ్య ఆశీస్సులతో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక ఆధ్వర్యంలో త్రైతశకం48 తెలుగు యుగాది క్యాలెండర్‌ను గురువారం నంద్యాల జిల్లా బనగానపల్లె పట్టణంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి వారి స్వగృహంలో క్యాలెండర్‌ను ఆవిష్కరించి, అనంతరం అక్కడి సిబ్బంది మరియు పలువురికి వాటిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ, శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు రచించిన ఈ తెలుగు కాలసూచికలో భగవద్గీత వచనాలను సులభమైన భాషలో అందరికీ అర్థమయ్యే విధంగా సమగ్రంగా పొందుపరిచినట్లు తెలిపారు. అలాగే ఇందులో దేవాలయ సంప్రదాయాలు, ఆత్మజ్ఞానం, తెలుగు పండుగల విశిష్టత, తెలుగు నెలల ప్రాముఖ్యతతో పాటు త్రైత సిద్ధాంతానికి సంబంధించిన భగవద్గీత శ్లోకాల సారాంశం మరియు జీవిత సమస్యలకు పరిష్కార మార్గాలు చేర్చినట్లు వివరించారు. ఇంకా, తెలుగు తిథులతో పాటు ఆంగ్ల తేదీలను సమన్వయంతో అందించడం వల్ల ప్రజలకు ఉపయోగకరంగా ఉండే గొప్ప కాలసూచికగా ఇది నిలుస్తుందని పేర్కొన్నారు. ఇలాంటి విలువైన క్యాలెండర్‌ను అందించడం హర్షణీయమని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదికకు చెందిన కొలిమిగుండ్ల, అవుకు, కోవెలకుంట్ల కమిటీ సభ్యులు ఎం.హెచ్. నాయుడు, జనార్ధన్, నాగేంద్ర, పోరెడ్డి రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెదేపా సభ్యత్వంతో.. ప్రతి కార్యకర్తకు ఆర్థిక భరోసా

**: పత్తికొండ ఎమ్మెల్యే కెఈ శ్యాంబాబు**



**వెల్దుర్తి, మార్చి 26,ప్రభాతవార్త :** తెదేపా సభ్యత్వంతో ప్రతి కార్యకర్తకు ఆర్థిక భరోసా ఉంటుందని పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు అన్నారు. మండలంలోని రామళ్లకోట, లక్ష్మీ పల్లి గ్రామాలలో ప్రమాదవశాత్తు ఇద్దరు మరణించారు. రామళ్లకోటలో కొట్టం రామనాయుడు విద్యుత్ ఘాతంతో చనిపోతే అతని భార్యకు విద్యుత్ కార్యాలయం నుంచి ఐదు లక్షలు, తెదేపా సభ్యత్వంతో 5 లక్షలు మంజూరు అయ్యాయి. శ్రీరంగాపురం గ్రామంలో టీడీపి కార్యకర్త రామాంజనేయులు ప్రమాదవశాత్తు మరణించాడని అతనికి ఐదు లక్షలు మంజూరయ్యాయని వీటికి సంబంధించిన చెక్కులు గురువారం ఆయా గ్రామాల్లో పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు జిల్లా టిడిపి నాయకులు సుబ్బరాయుడుతో కలిసి బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి నాయకులు సుబ్బరాయుడు, మాజీ ఎంపీపీ యల్ ఈ.జ్ఞానేశ్వర్ గౌడ్,రామళ్లకోట టీడీపీ నాయకులు రామకృష్ణ ఆచారి, శశి, గోవర్ధనగిరి రమణారెడ్డితదితరులు పాల్గొన్నారు.

# బొమ్మల సత్రం వద్ద.. 7 గడ్డివాములు అగ్నికి ఆహుతి

**: రూ 35వేలు నగదును అందించిన శిల్పా**

**: అగ్నిబాదితులను అండగా ఉంటానన్నా శిల్పా**

**నంద్యాల మార్చి 26,ప్రభాతవార్తప్రతినిధి** నంద్యాల పట్టణంలోని బొమ్మల సత్రము వద్ద సాయంత్రము అనుకోకుండా 7గడ్డివాములు అగ్నికి అహుతి అయ్యాయి. వివరాలోకి వెళ్లితే నంద్యాల పట్టణంలోని బొమ్మల సత్రము వద్ద బలిజపేట లో విషాదము చోటుచేసుకుంది. పశువుల దానా కోసం నిలవ్వ ఉంచిన 7 గడ్డివాములు ప్రమాద వశాత్తు అగ్నికి అహుతి అయ్యాయి. ఈ ఘనటపై సమాచారము అందుకున్న నంద్యాలమాజీ యంయల్ఎ శిల్పా రవిచంద్రకిశోరురెడ్డి వెంటనే స్పందించి అక్కడికి చేరుకుని ప్రమాద బాదితులను ఓదార్చారు. అనంతరము బాదితులకు తన వంతు సహాయంగా రూ350000 నగదను అక్కడిక్కడే అందించారు. ఈసందర్బముగా అయన మాట్లాడుతూ కష్టపడి పశువుల కోసవం నిలవ్వఉంచి దారా ఇలా కాలిబూడిదవ్వము అత్యంత దురదుష్టకమరమని చెప్పారు. బగుడు బలహీనీ వర్గాలకు ప్రభుత్వం అండగా నిలువాలన్నారు. బాదితులను తోణమే అర్థికంగా అదుకోవాలని డిమాండు చేశారు. ఈ అగ్ని ప్రమాదము వెనుక ఏవైన కారణాలు ఉన్నాయా అన్న కోణంలో పోలీసులు కేవు నమందు చేసి నిస్పక్షపాతముగావిచారణ జరుపాలని కోరారు. స్థానిక వైసిపి నాయకులు అశోక్‌రెడ్డి మాదవరెడ్డి ముందుకు వచ్చి పశువుల అవసరమైన దానా అందిసాంతమని హామీ ఇచ్చారు. ఎల్లప్పుడు మీకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈకార్యక్రమంలో వైసిపి నాయకుల దస్తగిరి అర్జిసి బాస్కరురెడ్డి అనంతలోఇ్మ, శంఖరరెడ్డి జాకీరు, సాయిరాంరెడ్డి కత్తినజీరు తదితరులు పాల్గొన్నారు.






# మహిళా హత్య కేసులో ఇద్దరు అరెస్టు

**నందికొట్కూరు,మార్చి 26,ప్రభాతవార్త:** పట్టణంలో కురువపేటకు వెళ్ళు రస్తాలో ఉన్న ముస్లీం స్మశానం ఎదురుగా నివాసం ఉంటున్న సరస్వతి ఆలియాస్ కళ్యాణిని అదనపు కట్నకానుకల కోసం ఆమె భర్త మేదర మల్లికార్జున మరియు అత్త నీలావతి ఇద్దరు కలిసి వేదించి 19.02.26 న ఆమెపై పెట్రోలు పోసి నిప్పంటించిన కేసులో ఇద్దరిని అరెస్టు చేసినట్లు పట్టణ సి.ఐ.వై.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. సరస్వతి కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతు 23.02.26న చనిపోయింది. అప్పటి నుండి మృతురాలి భర్త, అత్త పరారిలో ఉన్నారని వారు గురువారం రాబడిన సమాచారం మేరకు ముద్దాయిలు వారి ఇంటి బయట ఉండగా అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లుగా సి.ఐ.తెలిపారు.

# కూటమి ప్రభుత్వంపై నమ్మకం.. చెక్కుచెదరలేదు



**నంద్యాల, మార్చి 26,ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్ట్రాలని కూటమి ప్రభుత్వంపై నానాటికి నమ్మకము అదికము అవుతుందని 2024 నాటి నమ్మకము చెక్కు చెదరలేదని రాబోవు కాలంలో మరింత బలపడుతుందని జిల్లాబిజేపి అద్యక్షులు అబిరుచి మధు అన్నారు. గురువారము గోస్పాడు మండలం లోని కానాలపల్లె గ్రామంలో రామసుబ్బారెడ్డి నేతృత్వము 20 కుటుంబాలు జిల్లా బిజేపి అద్యక్షులుని సమక్షంలో బిజేపి తీర్థము పుచ్చుకున్నారు. అందులో బాగంగా డీలరు కాళింగిరి వెంకటేశ్వర్లు వార తమ్ములతో పాటు మరో 20కుటుంబాలు పార్టి తీర్థము పుచున్నారు. ఈసందర్బము పార్టి జిల్లా అద్యక్షులు అబిరుచి మదు వారిని సాదారణంగా పార్టిలోకి అహ్వానించి వారికి పార్టి కుండువను కప్పారు. ఈసందర్బము జిల్లా అద్యక్షులు అబిరుచి మధు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేపట్టు తున్న అబివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు అకర్శితులు అవుతున్నారు. నాడు అంటే 2024లో సాదించిన 161 స్థానాలో ఇంకా పెరుగుతామని అయన జోష్యము చెప్పారు. రెండు సంవత్సరాలు పూర్తి అయిన కూడా కూటమి ఓటు బ్యాంకు చెక్కు చెదరలేదని అయన అన్నారు.

# జాతరకు బందోబస్తు కల్పించండి

**– ఎర్రకోట రాజీవ్ రెడ్డి**



**ఎమ్మిగనూరు టౌన్, మార్చి26, ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు మండలం కడిమెట్ల గ్రామంలో నిర్వహించబడనున్న శ్రీశ్రీశ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి మహా రథోత్సవ మహోత్సవానికి బందోబస్తును నియమించా లని, అదేవిదంగా జాతరకు సంబంధించిన ఆహ్వాన పత్రికను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇన్చార్జి ఎర్రకోట రాజీవ్ రెడ్డి గురువారం ఎమ్మిగనూరు డివిజన్ డీఎస్పీ గారికి స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాబోయే రథోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు గ్రామములో అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. జాతరకు భారీగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున, శాంతి భద్రతల దృష్ట్యా పోలీసు శాఖ పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని కోరారు. డీఎస్పీ గారు కూడా కార్యక్రమానికి తగిన విధంగా భద్రతా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కందనాతి వేణుగోపాల్ రెడ్డి, కడిమెట్ల నాగభూషణ్ రెడ్డి పాల్గొన్నారు.

# గడ్డివాములు దగ్ధం..

**– రూ.3.50 లక్షలు నష్టం**

**దేవనకొండ, మార్చి 26, ప్రభాతవార్త;** మండలంలోని పాలకుర్తి గ్రామంలో గురువారం మాదిగ పెద్ద పెద్దయ్యకు చెందిన రెండు గడ్డివాములు దగ్ధమయ్యాయి. రెండు జొన్న సొప్పవాములు, ఒకటి వేరుశనగ వాము, ఒక ఎద్దులబండి దగ్ధమైంది. సుమారుగా రూ.3.50 లక్షలు నష్టం వాటిల్లినట్లు బాధితులు వాపోయాడు. గ్రామానికి చెందిన మాదిగ వెంకన్నకు చెందిన పశువులపాక, అందులో ఉన్న సామగ్రి పూర్తిగా దగ్ధమైంది. ఈ ప్రమాదంలో రూ.60 వేలు ఆస్తి నష్టం వాటిల్లిందని బాధితుడు వాపోయారు. బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



# ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి మైలురాయిగా.. ఆర్సెలర్ మిట్టల్ స్టీల్ ప్లాంట్

**- మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి ఎన్.రాఘవేంద్రరెడ్డి**

**మంత్రాలయం, మార్చి 26, ప్రభాతవార్త;** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధికి మరియు యువత భవిష్యత్‌కు దిశా నిర్దేశం చేసే కీలక ప్రాజెక్టుగా ఆర్సెలర్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ నిలుస్తుందని మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి ఎన్.రాఘవేంద్రరెడ్డి తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో భారీ పెట్టుబడులతో ఏర్పడుతున్న ఈ స్టీల్ ప్లాంట్ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊపిరి పోసే ప్రాజెక్టు అని పేర్కొన్నారు. సుమారు రూ.1,35,964 కోట్ల భారీ పెట్టుబడితో ఏర్పడనున్న ఈ పరిశ్రమ ద్వారా ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా లక్షలాది ఉద్యోగ అవకాశాలు సృష్టించబడనున్నాయని తెలిపారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం జాబ్స్ ఫస్ట్ విధానంతో పరిశ్రమలను ఆకర్షిస్తుందని తెలిపారు. పారదర్శక విధానాలు, వేగవంతమైన అనుమతులు మరియు పరిశ్రమలకు అనుకూల వాతావరణం కారణంగా ప్రపంచ స్థాయి కంపెనీలు ఆంధ్రప్రదేశ్ వైపు వస్తున్నాయని తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా స్టీల్ ఉత్పత్తి సామర్థ్యం భారీగా పెరగడంతో పాటు అనుబంధ పరిశ్రమలు, ఎంఎస్ఎంఈ రంగం మరియు రవాణా, లాజిస్టిక్స్ రంగాలకు కూడా పెద్ద ఎత్తున అభివృద్ధి జరుగుతుందన్నారు. రాష్ట్ర జీడీపీ వృద్ధి, ఎగుమతుల పెరుగుదల మరియు సా ్థనిక ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి ఈ పరిశ్రమ కీలకంగా మారనుందన్నారు. సుమారు 5,465 ఎకరాల్లో ఏర్పడనున్న ఈ ప్రాజెక్టు దశల వారీగా అభివృద్ధి చెందుతుందని, మొదటి దశలో 7.3 మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యం, రెండో దశలో 10.5 మిలియన్ టన్నుల సామర్థ్యంతో విస్తరించనున్నట్లు తెలిపారు. 2030 నాటికి పూర్తి స్థాయిలో కార్యకలాపాలు ప్రారంభమవుతాయన్నారు. ఈ పరిశ్రమ స్థాపనతో యువతకు ఉద్యోగాలు, రైతులకు ఆర్థిక అవకాశాలు మరియు స్థానిక ప్రాంతాలకు మౌలిక వసతుల అభివృద్ధి వేగవంతం అవుతుందని చెప్పారు. రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అగ్రగామిగా నిలబెట్టే దిశగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు అభినందనీయమన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను పారిశ్రామిక హబ్‌గా మార్చే లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తోందని, ఈ స్టీల్ ప్లాంట్ రాష్ట్ర అభివృద్ధిలో చారిత్రాత్మక మైలురాయిగా నిలుస్తుందన్నారు.



# శక్తియాప్ అవశ్యకత గురించి విస్తృతంగా అవగాహన



**నంద్యాల, మార్చి 26, ప్రభాతవార్త ప్రతినిధి:** నంద్యాల జిల్లా వ్యాప్తంగా మహిళల భద్రతపై భరోసా కల్పించేందుకు నేర నియంత్రణ, ఈవ్ టీజింగ్ అరికట్టేందుకు శక్తియాప్ అవశ్యకతను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలన్నా జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ అదేశాల మేరకు జిల్లా వ్యాప ్తంగా పోలీస్ అధికారులు వారి సిబ్బంది మరియు శక్తి టీం బృందాలు పాఠశాలల్లో, కళాశాలల్లో ముఖ్యమైన ప్రదేశాల్లో షాపింగ్ మాల్స్, బస్టాండ్, రైల్వేస్టేషన్లలో శక్తియాప్ యొక్క అవశ్యకతపై విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల రక్షణ కవచం శక్తియాప్ అని రాష్ట్ర ప్రభుత్వం మహిళల భద్రత కోసం ఏర్పాటు చేసిన శక్తియాప్ ప్రతిమహిళ తప్పక డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. శక్తియాప్ డౌన్‌లోడ్ చేసుకోవడం వల్ల విపత్కర పరిస్థితుల్లో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని రక్షిస్తారన్నారు.